# మన జనప్రగతి

తెలుగు దినపత్రిక


నిజం మా ధర్మం | వార్త మా వంతు | అభివృద్ధి మా లక్ష్యం

సంపుటి : 6 సంచిక : 155 పేజీలు : 8 వెల : రూ.2/- బుధవారం 01 జులై 2026 వైఎస్సార్ కడప

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


# ఖనిజ నిల్వలపై మినరల్ మ్యాపింగ్

- ఖనిజాలకు విలువ జోడింపుపై ప్రత్యేక దృష్టి
- మినరల్ వెల్త్ మార్కెట్ క్యాపిటలైజేషన్‌పై అధ్యయనం
- టెక్నాలజీ వినియోగంతో ఉచిత ఇసుక తవ్వకాల పర్యవేక్షణ
- గనుల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి,మన జనప్రగతి జూన్ 30:**రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో విలువైన ఖనిజ నిల్వల్ని గుర్తించేలా మినరల్ మ్యాపింగ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. క్రిటికల్ మినరల్స్, బల్క్ మినరల్స్‌తో పాటు విలువైన లోహాలు లభ్యం అయ్యే ప్రాంతాల మ్యాపింగ్ జరగాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వెలికి తీసే ఖనిజాలకు విలువ జోడించేలా ప్రాసెసింగ్ పక్రియను నిర్వహించే అంశంపైనా దృష్టి సారించాలని సూచించారు. క్యాంపు కార్యాలయంలో గనుల శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని ఖనిజ సంపదకు సంబంధించి మార్కెట్ క్యాపిటలైజేషన్ కు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. రాష్ట్రప్రభుత్వ రంగ సంస్థ ఏపీఎండీసీ ద్వారా విలువైన ఖనిజాల మార్కెట్ క్యాపిటలైజేషన్‌కు అవకాశం ఉందన్నారు. దీనిపై నిపుణులతో కలిసి అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మిగతా2లో...

## దేశ నిర్మాణంలో యువతదే కీలక భూమిక

మనం అభివృద్ధి చెందడమే కాదు.. -వెనక ఉన్నవారిని ముందుకు తీసుకెళ్లాలి

గిరిజన వర్సిటీ తొలి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**విశాఖపట్నం,మన జనప్రగతి జూన్ 30:**
దేశ నిర్మాణంలో విద్యావంతులైన యువతదే అత్యంత కీలక భూమిక అని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పష్టం చేశారు. మంగళవారం విశాఖపట్నంలోని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకకు రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు.మిగతాది 2లో...

## జీతభత్యాల వివరాలు అందించండి..

- కేంద్ర శాఖలకు 8వ పే కమిషన్ డెడ్‌లైన్
- 8వ వేతన సంఘం ప్రక్రియలో కీలక ముందడుగు
- ఉద్యోగుల జీతభత్యాల వ్యయ వివరాలను కోరిన కమిషన్
- జూన్ 30 లోగా ఆన్‌లైన్‌లోనే డేటా సమర్పించాలని ఆదేశం
- గత మూడేళ్ల ఆర్థిక సంవత్సరాల పూర్తి వివరాలు తప్పనిసరి
- సిఫార్సుల రూపకల్పనలో ఈ సమాచారం అత్యంత కీలకం

**ముంబయి,మన జనప్రగతి జూన్ 30:**
కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణకు సంబంధించి 8వ వేతన సంఘంతన కార్యకలాపాలను కీలక దశకు చేర్చింది. ఉద్యోగుల జీతాలు, అలవెన్సులపై సిఫార్సులు చేసేందుకు ముందుగా.. ప్రభుత్వం ప్రస్తుతం ఎంత ఖర్చు చేస్తోందో స్పష్టమైన అంచనాకు రావాలని కమిషన్ భావిస్తోంది. ఇందులో భాగంగా అన్ని మిగతాది 2లో...



## మహా సిఎం ఫడ్నవీస్‌తో పవన్ కల్యాణ్ భేటీ

తూర్పు కనుమలలో పులుల సంరక్షణపై చర్చ

రెండు ఆడపులులలను ఇచ్చేందుకు సిఎం అంగీకారం



**ముంబయి,మన జనప్రగతి జూన్ 30:**
మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌తో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. ఇరు రాష్ట్రాల మధ్య పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై నేతలు చర్చించారు. ముంబయిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. తూర్పు కనుమల్లో పులుల సంరక్షణ, మహారాష్ట్ర నుంచి రాష్ట్రానికి రెండు ఆడ పులులు ఇచ్చే అంశాలపై చర్చలు సాగాయి. ఉమ్మడి ప్రయోజనాలకు మిగతాది 2లో...

## కారును వేగంగా ఢీకొన్న కంటెయినర్

● అదే వేగంతో ముందున్న ట్యాంకర్‌ను ఢీకొన్న కారు ● రెండు వాహనాల మధ్య నుజ్జునుజ్జు అయిన కారు ● చిన్నారి సహా ఇద్దరు మృతి



**విజయవాడ,మన జనప్రగతి జూన్ 30:** కృష్ణా జిల్లాలోని బీబీగూడెం వద్ద ఉన్న పశ్చిమ బైపాస్ రోడ్డులో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా దూసుకొచ్చిన కంటైనర్.. కారును వెనక నుంచి ఢీకొట్టడంతో.. ముందున్న ట్యాంకర్‌ను ఆ కారు బలంగా ఢీకొట్టింది. ఈ క్రమంలో కంటైనర్,

మిగతా2లో...

## సిఎం రేవంత్‌తో సునీల్ మిట్టల్ భేటీ

సమగ్ర డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని సూచన

**హైదరాబాద్,మన జనప్రగతి జూన్ 30:**
ఎంసీఆర్ హెచ్ ఆర్డీ బోధీ పెవిలియన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ పారిశ్రామిక వేత్త, భారతీ ఎంటర్‌ప్రైజెస్ ఛైర్మన్ సునీల్ భారతి మిట్టల్ మర్యాద పూర్వకంగా కలిసారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణారావు పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వ విద్యలో తీసుకు వస్తున్న సంస్కరణలను మిట్టల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతాది 2లో...



## దిల్లీ కాంగ్రెస్‌కు ఏటీఎంగా తెలంగాణ

బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ విమర్శ




**హైదరాబాద్,మన జనప్రగతి జూన్ 30:**
కాంగ్రెస్ దిల్లీ దర్బార్‌కు తెలంగాణను ఏటీఎంగా మార్చారని భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ విమర్శించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అధ్యక్షతన మల్కాజిగిరిలోని ఔషాపూర్ రాక్ ఎంక్లేవ్‌లో జరిగిన భాజపా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నితిన్ నబీన్ మాట్లాడారు. మోదీ నేతృత్వంలో భాజపా వెంట నడిచేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారు. భాజపాను గెలిపించిన రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. దేశంలో 12 ఏళ్లలో చాలా పరివర్తన వచ్చింది. మిగతాది 2లో...

# ప్రపంచ ఏరోస్పేస్ రాజధానిగా తెలంగాణ

- హైదరాబాద్ నుంచే ప్రపంచ విమానయాన భవిష్యత్‌కు దిశానిర్దేశం
- వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుల పనులు త్వరలో ప్రారంభం...
- కొత్తగూడెం విమానాశ్రయానికి త్వరలో గ్రీన్ సిగ్నల్
- అత్యాధునిక యుద్ధ విమానాల్లో 'మేడ్ ఇన్ తెలంగాణ'
- మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్,మన జనప్రగతి జూన్ 30:**
ప్రపంచ ఏరోస్పేస్ పరిశ్రమకు తెలంగాణ కొత్త కేంద్రంగా అవతరిస్తోందని, ఇకపై అత్యాధునిక విమానాలు, యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు, రక్షణ వ్యవస్థల తయారీలో హైదరాబాద్ ప్రపంచ పటంలో అగ్రస్థానంలో నిలవబోతోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లో జరిగిన ఏరోమార్ట్ హైదరాబాద్-2026 అంతర్జాతీయ ఏరోస్పేస్ / డిఫెన్స్ బిజినెస్ కన్వెన్షన్ ప్రారంభోత్సవంలో మంత్రి మాట్లాడుతూ, 'ప్రపంచ ఏరోస్పేస్ రంగం ఇప్పుడు తెలంగాణ వైపు చూస్తోంది. పెట్టుబడులు, పరిశ్రమలు, అత్యాధునిక సాంకేతికతకు తెలంగాణెళి కొత్త మిగతాది 2లో...



# ప్రపంచ ఏరోస్పేస్ రాజధానిగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)
చిరునామా' అని స్పష్టం చేశారు. భారత వైమానిక దళంలో ్గ ÷టైర్ పైలట్‌గా పనిచేసిన అనుభవాన్ని గుర్తు చేసుకుంటూ, సూపర్‌సోనిక్ యుద్ధ విమానాలను నడిపిన వ్యక్తిగా ఏరోస్పేస్ రంగంలో నాణ్యత, ఖచ్చితత్వం ఎంత కీలకమో తనకు ప్రత్యక్ష అనుభవం ఉందన్నారు.
'ఒక్క చిన్న విడిభాగం లోపం కూడా మిషన్ విజయాన్ని ప్రభావితం చేస్తుంది. అలాంటి అత్యున్నత ప్రమాణాలను తెలంగాణ పరిశ్రమలు నేడు విజయవంతంగా అందిస్తున్నాయి' అని చెప్పారు. అమెరికా అధ్యక్షుడి హెలికాప్టర్‌కు అవసరమైన క్యాబిన్లు, అపాచీ యుద్ధ హెలికాప్టర్ల నిర్మాణ భాగాలు, ఎఫ్?16 యుద్ధ విమానాల రెక్కలు, ప్రపంచ ప్రఖ్యాత ఏరో ఇంజిన్ విడిభాగాలు, ఎంఆర్‌ఓ వ్యవస్థలు నేడు తెలంగాణలోనే తయారవుతున్నాయని మంత్రి తెలిపారు. 'మేడ్ ఇన్ తెలంగాణ' అనే ముద్ర ఇప్పుడు ప్రపంచ ఆకాశంలో గర్వంగా ఎగురుతోంది' అని పేర్కొన్నారు. స్పెయిన్, కెనడాలకు చెందిన అంతర్జాతీయ దిగ్గజాలు తెలంగాణలో




పెట్టుబడులు పెట్టడం రాష్ట్ర పారిశ్రామిక విశ్వసనీయతకు నిదర్శనమన్నారు.
ఫ్రాన్స్, ఇటలీ సహా 25కిపైగా దేశాల కంపెనీలు ఏరోమార్ట్‌లో పాల్గొనడం తెలంగాణ అంతర్జాతీయ ప్రాధాన్యతను మరింత పెంచిందని తెలిపారు. తెలంగాణలో ఇప్పటికే 1,500కు పైగా ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలకు సేవలందిస్తున్న ఎంఎస్‌ఎంఈలు పనిచేస్తున్నాయని, పరిశ్రమలకు అవసరమైన అత్యాధునిక పారిశ్రామిక పార్కులు, ప్రత్యేక ఆర్థిక మండలాలు, ప్లగ్-అండ్-ప్లే మౌలిక సదుపాయాలు రాష్ట్రాన్ని దేశంలోనే అత్యంత ఆకర్షణీయ పెట్టుబడి గమ్యస్థానంగా మార్చాయని చెప్పారు. డీఆర్‌డీఓ, రక్షణ రంగ ప్రభుత్వ సంస్థలు, పరిశోధనా కేంద్రాలు, ప్రైవేట్ పరిశ్రమలు ఒకే నగరంలో ఉండటం హైదరాబాద్‌కు ప్రపంచ స్థాయి పోటీ సామర్థ్యాన్ని కల్పించిందన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా మారుతున్న ఐటీఐలు ప్రపంచ స్థాయి ఏరోస్పేస్ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యంతో కూడిన యువతను తీర్చిదిద్దుతున్నాయని తెలిపారు. తెలంగాణ ఏరోస్పేస్, డిఫెన్స్ రంగం గత కొన్నేళ్లుగా దాదాపు 30 శాతం వార్షిక వృద్ధిని నమోదు చేయగా, గత ఏడాది ఎగుమతులు 103 శాతం పెరిగి, రాష్ట్రానికి ఎన్నో దశాబ్దాలుగా అగ్రగామిగా ఉన్న ఔషధ రంగాన్నే అధిగమించడం తెలంగాణ పారిశ్రామిక చరిత్రలో ఒక స్వర్ణ అధ్యాయమని మంత్రి పేర్కొన్నారు. ÷ూష్ట్ర ప్రభుత్వం విమానయాన రంగ విస్తరణకు చారిత్రక నిర్ణయాలు తీసుకుందని మంత్రి వెల్లడించారు.

# దేశ నిర్మాణంలో యువతదే కీలక భూమిక

(మొదటి పేజీ తరువాయి)
ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.. 'నేను కూడా ఒక మారుమూల గ్రామం నుంచి వచ్చిన మొదటి గ్రాడ్యుయేట్‌ను. ఈరోజు ఇంతమంది యువతీయువకులకు పట్టాలు అందించడం నాకు ఎంతో సంతోషాన్నిస్తోందని భావోద్వేగంగా పేర్కొన్నారు. ఉన్నత శిఖరాలను అధిరోహించే క్రమంలో సమాజంలో ఇంకా వెనుకబడి ఉన్న అట్టడుగు వర్గాలను మరవకూడదని ఆమె విద్యార్థులకు హితవు పలికారు. 'మీరు జీవితంలో ముందుకు వెళ్లడమే కాదు.. ఒక్కసారి వెనక్కి తిరిగి చూస్తే అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న ఎందరో పేదలు, అట్టడుగు వర్గాల వారు కనిపిస్తారు. వారిని ప్రోత్సహించడంలో మీ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. 'వికసిత్ భారత్' లక్ష్య



సాధన దిశగా యువత పాత్ర ఎంతో కీలకమని, దేశ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం లాంటి మహానుభావుల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని ద్రౌపది ముర్ము ఆకాంక్షించారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే అసలైన విద్య అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. నాణ్యమైన విద్య సమాజంలోని ప్రతి వర్గానికి చేరాలని ఆకాంక్షించారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే వికసిత్ భారత్ కల సాకారం అవుతుందన్నారు. స్వయంకృషితో రాష్ట్రపతిగా ఎదిగిన వ్యక్తి ద్రౌపది ముర్ము అని కొనియాడారు. విద్యార్థులను భవిష్యత్తు నాయకులుగా తీర్చిదిద్దుతామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా13 మందికి రాష్ట్రపతి బంగారు పతకాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్, మంత్రి సంధ్యారాణి, ట్రైబల్ యూనివర్సిటీ ఛాన్సలర్, వీసీ పాల్గొన్నారు.

# జీతభత్యాల వివరాలు అందించండి..

(మొదటి పేజీ తరువాయి)
ఉద్యోగుల జీతభత్యాలకు సంబంధించిన పూర్తి వివరాలను కమిషన్ ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆన్‌లైన్ డేటా పోర్టల్‌లో సమర్పించాలని ఆదేశాలు జారీ అయ్యాయి.
ఈ సమాచారాన్ని అప్‌లోడ్ చేయడానికి జూన్ 30 తుది గడువుగా నిర్ణయించినట్లు 8వ పే కమిషన్ అప్‌డేట్స్‌ను పంచుకునే ఒక పోర్టల్ పేర్కొంది. ఈ ప్రక్రియలో వందలాది ప్రభుత్వ కార్యాలయాలు, భారీ ఆర్థిక డేటా ఇమిడి ఉన్నందున, అన్ని సంస్థలు గడువులోగా ఈ పని పూర్తి చేస్తాయా? లేదా? కమిషన్ మరింత సమయం ఇస్తుందా అనేది వేచి
సమాచారమంతా తప్పనిసరిగా తమ అధికారిక ఆన్‌లైన్ డేటా పోర్టల్ ద్వారానే సమర్పించాలని కమిషన్ స్పష్టం చేసింది. ఆఫ్‌లైన్ పద్ధతిలో ఎలాంటి వివరాలను స్వీకరించబోమని స్పష్టం చేసింది. అంటే.. మంత్రిత్వ శాఖలు భౌతిక ఫైళ్లు, ఎక్సెల్ షీట్లు, ప్రింటెడ్ డాక్యుమెంట్లు లేదా ఈ-మెయిల్ ద్వారా సమాచారాన్ని పంపడానికి వీల్లేదు. కేవలం ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసిన డేటాను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు. సిఫార్సుల రూపకల్పన కోసం ఒకే డిజిటల్ డేటాబేస్‌ను రూపొందించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.
నివేదికల ప్రకారం.. గత మూడు పూర్తి ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన వ్యయ వివరాలను అందించాలని కమిషన్ కోరింది. 2022-23, 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాలలో ఉద్యోగుల జీతభత్యాలపై అయిన ఖర్చు వివరాలు సమర్పించాల్సి ఉంటుంది. పే మ్యాట్రిక్స్ లెవల్ 1 నుంచి లెవల్ 18 వరకు అన్ని స్థాయిలలో జీతాలు, వివిధ రకాల అలవెన్సులపై ఎంత ఖర్చు చేశారో విడివిడిగా చూపించాలి.
కేవలం మూల వేతనం ( మాత్రమే కాకుండా ప్రతి అంశానికి సంబంధించిన పూర్తి వ్యయ వివరాలను కమిషన్ కోరింది. ఇందులో బేసిక్ పే, మిలిటరీ సర్వీస్ పే, కరవు భత్యం (డీఏ), ఇంటి అద్దె భత్యం (హెచ్‌ఆర్‌ఏ), రవాణా భత్యం (టీపీటీఏ), రిస్క్ అండ్ హార్డ్‌షిప్ అలవెన్స్, రైల్వే ఉద్యోగులకు రన్నింగ్ స్టాఫ్ అలవెన్సులు, నాన్-ప్రాక్టీసింగ్ అలవెన్స్ (ఎన్‌పీఏ) వంటి అన్ని వివరాలు ఉండాలి. వీటికి తోడు ఉద్యోగులకు చెల్లించే ఇతర అలవెన్సుల వివరాలను కూడా పొందుపరచాలి. ప్రతి ఆర్థిక సంవత్సరంలో అలవెన్సులపై అయిన మొత్తం ఖర్చును కూడా నివేదించాల్సి ఉంటుంది.
వేతన సంఘం తన సిఫార్సుల రూపకల్పనకు ముందు చేపట్టే అతి ముఖ్యమైన చర్యలలో ఈ డేటా సేకరణ ఒకటి. ప్రస్తుతం వివిధ పే లెవల్స్‌లో జీతభత్యాలపై ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తుందో అధ్యయనం చేయడం ద్వారా, భవిష్యత్తులో చేసే సవరణల వల్ల ప్రభుత్వ ఖజానాపై పడే ఆర్థిక ప్రభావాన్ని కమిషన్ కచ్చితంగా అంచనా వేయగలదు. సవరించిన పే స్కేల్స్, అలవెన్సులు, ప్రభుత్వ మొత్తం వ్యయం, దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వం వంటి అంశాలపై పటిష్టమైన సిఫార్సులు చేయడానికి ఈ సమాచారం దోహదపడుతుంది. ఈ డేటా సేకరణ పూర్తయ్యాక, కమిషన్ గణాంకాలను విశ్లేషించి, నివేదిక రూపకల్పనలో తదుపరి దశకు వెళ్లే అవకాశం ఉంది.

# ఖనిజ నిల్వలపై మినరల్ మ్యాపింగ్



(మొదటి పేజీ తరువాయి)
బీచ్ శాండ్, రేర్ ఎర్త్ మినరల్స్, ముడి ఇనుము, మాంగనీస్, అల్యూమినా లాంటి వివిధ ఖనిజాలకు విలువ జోడింపు పక్రియ ద్వారా గరిష్టంగా రెవెన్యూను ఆర్జించేందుకు ఆస్కారం ఉందని సీఎం అన్నారు. దేశంలోని కొన్ని రాష్ట్రాలు ఖనిజ ఆదాయం కారణంగానే రెవెన్యూ మిగులు సాధించాయని సీఎం వ్యాఖ్యానించారు. ఖనిజాల వ్యాల్యూ అడిషన్ కు సంబంధించి విస్తృతంగా చర్చించి ఓ ప్రత్యేక విధానం తీసుకువచ్చే అంశాన్ని పరిశీలించాలన్నారు. రాష్ట్రంలోనే ఈ ఖనిజాల విలువ జోడింపు పక్రియ జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఏపీ, ఒడిశా, కేరళ లాంటి రాష్ట్రాల్లో్ర లభ్యమయ్యే అత్యంత విలువైన రేర్ ఎర్త్ మినరల్స్‌పై క్లస్టర్ ఏర్పాటు చేయాలని సూచించారు. టైటా నియం, ఇల మనైట్, మోనజైట్ లాంటి హై వాల్యూ మినరల్స్ నిల్వలు ఏమేరకు ఉన్నాయన్న దానిని గుర్తించాలన్నారు. ఎలక్ట్రానిక్స్, మాగ్నెట్స్ సహా విలువైన లోహాలను తయారు చేసేందుకు రేర్ ఎర్త్ మినరల్స్ వెలికితీత జరగాలన్నారు.
ప్రత్యేకమైన పరికరాల తయారీకి కీలకమైన ఈ లోహాలు అణు ఇంధనం సహా వ్యూహాత్మకంగా దేశానికి కూడా అత్యంత కీలకమని సీఎం అన్నారు. రాష్ట్రంలో జొన్నగిరి సహా చిత్తూరు జిల్లా చిగురుగుంట వద్ద కూడా బంగారం నిల్వలు ఉన్నాయని మిగతా బ్లాక్స్ పై కూడా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి గనుల శాఖకు సూచనలి చ్చారు. రాష్ట్రంలోని 126 ప్రాంతాల్లో క్రిటికల్, బల్క్ ఖనిజాలు సహా ఇతర విలువైన ఖనిజాలను గుర్తించా మని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రస్తుతం మైనింగ్ ఆపరేషన్స్ ద్వారా రెవెన్యూలో 18 శాతం మేర వృద్ధి నమోదైనట్టు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం గనుల తవ్వకాలను కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించా రు. ఖనిజ సంపద ద్వారా రాష్ట్రానికి గరిష్ట ఆదాయం వచ్చేలా చూడాలని సూచించారు. ఇసుక తవ్వకాల, సరఫరా పై కూడా పూర్తి స్థాయి నిఘా ఉంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇసుక రీచ్ ల వద్ద సీసీ కెమెరాలతో పాటు శాటిలైట్ చిత్రాల ద్వారా విశ్లేషిం చటంతో పాటు వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ ఏర్పా టు చేయా లన్నారు.
ప్రజల కోసమే ఇసుకపై వెయ్యి కోట్ల రూ.ల మేర ఆదాయాన్ని వదిలేసి ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని అన్నారు. ప్రజలు సద్వినియో గం చేసు కునేలా చూడాలని అధికారులను సీఎం ఆదే శించారు. ఈ సమీక్షలో గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, సీఎస్ సాయి ప్రసాద్, గనుల శాఖ, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శులు ముఖేష్ కుమార్ మీనా, పీయుష్ కుమార్ సహా ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఢిల్లీ కాంగ్రెస్‌కు ఏటీఎంగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)
కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. పశ్చిమబెంగాల్‌లో ఎలా గెలిచారని చాలా మంది నన్ను అడుగుతున్నారు. భాజపా కార్యకర్తల కష్టాలతో పశ్చిమబెంగాల్‌లో గెలిచామని చెప్పాను. అక్కడ పార్టీ కార్యకర్తలను చాలా ఇబ్బందులకు గురిచేశారు. అయినా, లెక్కచేయకుండా భాజపాని గెలిపించాలనే ఆలోచనతో వారు పనిచేశారు. సర్‌పై ప్రజలకు భాజపా కార్యకర్తలు అవగాహన కల్పించాలి. తెలంగాణలో సర్‌పై ప్రజలు సంతోషంగా ఉన్నారు. తెలంగాణలో ఆర్‌ఆర్ ట్యాక్స్ విధిస్తున్నారు. ఇక్కడి నుంచి ఢిల్లీకి డబ్బులు వెళ్తున్నాయి. ఢిల్లీ దర్బార్‌కు తెలంగాణ ఏటీఎంగా మార్చారు. తెలంగాణలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ఇచ్చింది.. కానీ, ఒక్కటికూడా పూర్తి చేయలేదు. కాంగ్రెస్.. అవినీతి, నేరాల తరహా పాలన చేస్తున్నారు. కాంగ్రెస్, ఎంఐఎం, బీఆర్‌ఎస్ కలిసే ఉన్నాయి. రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు ఇంకా అన్యాయం జరుగుతూనే ఉందని నితిన్ నబీన్ ఆరోపించారు. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.



# సిఎం రేవంత్‌తో సునీల్ మిట్టల్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)
వివరించారు. ప్రభుత్వ పాఠశాలను పూర్తి గా ప్రక్షాళన చేస్తున్నట్లు వివరించారు. నిరుద్యోగుల్లో నైపుణ్యాలను పెంపోందించడానికి స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఐటీఐలను ఏటీసీ లుగా మారుస్తున్నామని తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలను అభివృద్ధి చేస్తున్నాం.. చందన్‌వెల్లి డేటా సెంటర్ ప్రాజెక్టును వీలైనంత త్వరగా ప్రారంభించాలని సూచించారు. తెలంగాణలో మరింత పెద్ద సమగ్ర డేటా సెంటర్ మరియు ఎఐ మౌలిక సదుపాయాల క్యాంపస్‌ను ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలించాలని సూచన చేశారు. హైదరాబాద్‌లో ఎయిర్‌టెల్ డిజిటల్, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ , ఎఐకార్యకలాపాలపైన దృష్టి పెట్టాలన్నారు. భవిష్యత్ పెట్టుబడి అవకాశాలు, సమస్యలను పరిష్కరించడం కోసం తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసేలా ఒక సీనియర్ ఎగ్జిక్యూటివ్‌ను నామినేట్ చేసి సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. భారతీ పౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, ఏటీసీల్లో చదువుకునే విద్యార్థులకు స్కాలర్ షిప్ లు అందజేస్తామని సునీల్ మిట్టల్ తెలిపారు. ఎయిర్ టెల్ కు రెండో హెడ్ క్వార్టర్ లా హైదరాబాద్ ను చూస్తున్నామని మిట్టల్ అన్నారు. డేటా సెంటర్ల కెపాసిటీని మరింత పెంచడానికి ముందుకు వస్తామని హామీ ఇచ్చారు. ఫైబర్ కనెక్టివిటీ మరింత పెంచడంపైన ఆసక్తి చూపించిన సునీల్ మిట్టల్.

# మహా సిఎం ఫడ్నవీస్‌తో పవన్ కల్యాణ్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)
సంబంధించి భవిష్యత్తులో మరింత సహకరించుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు కనుమల ప్రాంతంలో ఆడ పులుల సంఖ్య గణనీయంగా తగ్గడంతో జన్యుపరమైన సమస్యలు తలెత్తాయన్నారు. ఈ క్రమంలో పులుల సంఖ్య పునరుద్ధరణకు మహారాష్ట్ర ప్రభుత్వ సహకారం తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు రెండు ఆడ పులులు ఇచ్చేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని.. ఈ సహకారానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. తూర్పు కనుమలలో పులుల
సంరక్షణ చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. ఏపీలోని తూర్పు కనుమల ప్రాంతంలో ఆడపులుల సంఖ్య గణనీయంగా తగ్గడంతో జన్యుపరమైన సమస్యలు వచ్చాయని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో పులుల సంఖ్య పునరుద్ధరణకు మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆంధప్రదేశ్‌కు రెండు ఆడపులులను ఇచ్చేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు.

# కారును వేగంగా ఢీకొన్న కంటెయినర్

(మొదటి పేజీ తరువాయి)
ట్యాంకర్ మధ్యలో కారు నుజ్జునుజ్జయ్యింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో నాలుగేళ్ల చిన్నారి చనిపోవడం తీవ్రంగా కలిచివేసింది. ఇదే ప్రమాదంలో ఎదురుగా వెళ్తున్న బైక్‌ను కూడా ట్యాంకర్ బలంగా ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ప్రయాణిస్తున్న వ్యక్తి కూడా దుర్మరణం చెందాడు. ప్రమాదం జరిగిన తీరు చూసి స్థానికులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. కంటైనర్, ట్యాంకర్‌కు మధ్యలో కారు నామరూపాలు లేకుండాపోయింది. మృతదేహాలు కారు లోపలే ఇరుక్కుపోయిన పరిస్థితి. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని పొక్లెయినర్ సాయంతో కారును బయటకు తీసి.. అందులో నుంచి మృతదేహాలను వెలికితీశారు.
ఈ ప్రమాదంపై గన్నవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కంటైనర్ డ్రైవర్ అతివేగంగా వచ్చి ఢీకొట్టడం వల్లే ప్రమాదం జరిగిందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఆ ప్రాంతంలో సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రమాద విషయాన్ని కుటుంబసభ్యులకు తెలియజేశారు.

# ఏపీ ఈఏపీసెట్-2026 ఫలితాల విడుదల వాయిదా




**అమరావతి,మన జనప్రగతి జూన్ 30:** ఆంధ్రప్రదేశ్‌లో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఏపీ ఈఏపీసెట్-2026 ఫలితాల విడుదలను రాష్ట్ర ప్రభుత్వం వాయిదా వేసింది. సీబీఎస్సీ 12వ తరగతి ఫలితాలు పూర్తిస్థాయిలో రానందున, విద్యార్థుల అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. షెడ్యూల్ ప్రకారం జూన్ 1న ఫలితాలను విడుదల చేయాల్సి ఉండగా, ఇంటర్మీడియట్ మార్కులకు 25 శాతం వెయిటేజ్ ఉండటంతో ఏ ఒక్క విద్యార్థికీ నష్టం జరగకుండా జాగ్రత్త పడాలని ప్రభుత్వం నిర్ణయించింది. సీబీఎస్సీ రివైజ్డ్ ఫలితాలు, అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరం అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు వచ్చిన అనంతరం ఈఏపీసెట్ ఫలితాలను విడుదల చేయనున్నారు. ఏడాది మే 12 నుంచి 20 వరకు నిర్వహించిన ఏపీ ఈఏపీసెట్ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 3.29 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. తాజా నిర్ణయం ప్రకారం జులై 2 వరకు ఈఏపీసెట్ ఫలితాల విడుదల వాయిదా పడింది.

మనజనప్రగతి
తెలుగు దినపత్రిక
నిజం మా ధర్మం | వార్త మా వంతు | అభివృద్ధి మా లక్ష్యం
01 - 07 - 2026

# ఈవిఎంల భద్రతకు సంబంధించి ఎటువంటి నిర్లక్ష్యం వద్దు: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి.



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూన్ 30:**–ఈవిఎం ల భద్రతకు సంబంధించి ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఉన్న ఈవిఎమ్ గోడాన్ ను కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఈవిఎమ్ గోడాన్ ను పరిశీలిస్తూ ఈవిఎం ల భద్రతకు సంబంధించి ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు.ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలన్నారు.ఈవిఎం లకు సంబంధించిన భద్రత ఏర్పాట్లు,సీసీ టీవీ పర్యవేక్షణ,ఎంట్రీ ఎగ్జిట్ రిజిస్టర్ నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించి కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.అదే విధంగా జిల్లాలో జరుగుతున్నటువంటి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమశీ పురోగతి గురించి కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు.కార్యక్రమంలో ఎన్నికల విభాగం సూపరిశీటెండెంట్ మురళి, తెలుగుదేశం పార్టీ లీగల్ జనరల్ సెక్రెటరీ ఎల్.వి.ప్రసాద్, టీడీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణుడు, బిజెపి పార్టీ తరపున సాయి ప్రదీప్, వైఎస్ఆర్సిపి పార్టీ తరపున సములు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్స్ డే సందర్భంగా రక్షిత ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరం

● జూలై 1న ఉచిత బీపీ,షుగర్ పరీక్షలు ● మహిళలకు ప్రత్యేక వైద్య సేవలు




**పత్తికొండ మన జనప్రగతి జూన్ 30:**–జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు పత్తికొండలోని రక్షిత ఆసుపత్రి ఆధ్వర్యంలో జూలై 1న ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి ఎండీ డాక్టర్ యు. రవికుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పత్తికొండ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు రక్షిత ఆసుపత్రి ఎల్లప్పుడూ కట్టుబడి ఉందన్నారు. శిబిరంలో ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి వైద్య సలహాలు, చికిత్స అందజేస్తామని తెలిపారు.ఆదోని రోడ్డులో సవరమ్మ ఆలయం సమీపంలోని రక్షిత ఆసుపత్రిలో ఈ శిబిరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మహిళలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలపై గైనకాలజిస్ట్ డాక్టర్ జి. పుష్ప ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందిస్తారని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రవికుమార్ కోరారు.

# ఉన్నత లక్ష్యంతో చదివితేనే విజయాలు సాధ్యం

● ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

● ప్రభుత్వ ఉర్దూ కళాశాల ప్రిన్సిపాల్ రవి



**వేంపల్లి మన జనప్రగతి జూన్ 30:**ప్రతి విద్యార్థి ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదవాలని వేంపల్లి ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవి సూచించారు. మంగళవారం కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత ఉర్దూ పాఠ్యపుస్తకాలు, ఇతర విద్యా సామగ్రిని విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోందన్నారు.ఉర్దూ మీడియం విద్యార్థులకు దాదాపు 15 సంవత్సరాల తర్వాత ఉచిత ఉర్దూ పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడం ఆనందదాయకమన్నారు. ఉర్దూ మీడియం విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని,అందుబాటులో ఉన్న అవకాశాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. **ఇంటర్ ప్రవేశాలు ప్రారంభం..** ఈ విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ రవి తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులందరూ కళాశాలలో చేరి తమ ఉన్నత విద్యను కొనసాగించాలని కోరారు.గత ఏడాది నుంచి ఉర్దూ మీడియంతో పాటు ఇంగ్లిష్ మీడియంలో కూడా బోధన ప్రారంభించామని, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని కళాశాలలో ప్రవేశాలు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు భాస్కర్ నాయక్,షరీఫ్,బాషా,ఫైరోజ్ ఖాన్,బాబా ఫకృద్దీన్,షఫీఉల్లాహ్, ఖలీలుల్లాహ్,నూర్ తదితరులు పాల్గొన్నారు.మరిన్ని వివరాలకు.8919393477,9885803863, 9248786996 నంబర్లను సంప్రదించాలని కళాశాల యాజమాన్యం కోరింది.

# బద్వేల్‌లో భూ సమస్యల పరిష్కార వేదిక



**పోరుమామిళ్ల /బద్వేల్,మన జనప్రగతి జూన్ 30 :–** ప్రజలకు మరింత చేరువగా పరిపాలనను అందించాలనే లక్ష్యంతో చేపట్టిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఒక నియోజకవర్గం, ఒక నెల, నాలుగు పర్యటనలు" కార్యక్రమం మంగళవారం బద్వేల్ పట్టణంలోని శ్రీరాఘవేంద్ర గ్రాండ్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయడం జరిగింది. బద్వేల్ డివిజన్ ఆర్డీవో చంద్రమోహన్, ఉమ్మడి కడప జిల్లా డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా స్థాయి, డివిజనల్ స్థాయి, మండల స్థాయి అధికారులు పాల్గొనడం జరిగింది.బద్వేల్ నియోజకవర్గంలోని 7 మండలాల ప్రజల నుంచి మొత్తం 87 అర్జీలు రావడం జరిగింది. అందిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దేశిత గడువులో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఇప్పటివరకు జరిగిన మూడు పర్యటనలలో బద్వేల్ నియోజకవర్గంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ వన్ మంత్, వన్ కాన్స్టెన్సీ యందు మొత్తం 672 అర్జీలు స్వీకరించగా ఇప్పటికే 65 అర్జీలకు పరిష్కారం చూపించడం జరిగిందని, మిగతా అర్జీలు ఇన్ ప్రోగ్రెస్ లో ఉన్నాయని ఆర్డిఓ చంద్రమోహన్ తెలిపారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణను వేగవంతం చేయాలి

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి






**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూన్ 30:**–ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి, నిర్దేశిత గడువులోపు డిజిటైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి మండలాల వారీగా పురోగతిని సమీక్షించారు.బీఎల్ఓలు తప్పనిసరిగా ఇంటింటికీ వెళ్లి ఓటరు వివరాలను నమోదు చేయాలని, ప్రజలను సచివాలయాలకు పిలిపించవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. పనితీరు తక్కువగా ఉన్న బీఎల్ఓలను గుర్తించి, మెరుగైన పనితీరు కనబరుస్తున్న వారి అనుభవాలను ఇతరులతో పంచుకోవాలని సూచించారు. ఎన్నికల విధులు చట్టబద్ధమైన బాధ్యత అని పేర్కొన్న కలెక్టర్, విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై ప్రజా ప్రాతినిధ్య చట్టం1951 ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. రోజుకు 6 నుంచి 7 గంటలు క్షేత్రస్థాయిలో పనిచేస్తూ కనీసం 10 శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు.కల్లూరు మండలంలో పలువురు బీఎల్ఓలు పనులు ప్రారంభించకపోవడం, కొందరు తక్కువ నమోదులు మాత్రమే చేయడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తహశీల్దార్లు బీఎల్ఓల పనితీరును నిరంతరం పర్యవేక్షించి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై వెంటనే చర్యలకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు.ఆలూరు, గూడూరు, ఆస్పరి మండలాల్లో పురోగతి బాగుండగా, ఆదోని అర్బన్, మంత్రాలయం, కర్నూలు అర్బన్, కల్లూరు, హోళగుంద మండలాల్లో పనులు వేగవంతం చేయాలని సూచించారు.పెన్షన్ పంపిణీ సందర్భంగా అవసరమైన పత్రాలు, ఎన్యూమరేషన్ ఫారాలు సిద్ధంగా ఉంచేలా లబ్ధిదారులకు ముందస్తు సమాచారం ఇవ్వాలని, రేషన్ దుకాణాల వద్ద బీఎల్ఓలను అందుబాటులో ఉంచి ప్రజలకు సహాయం చేయాలని ఆదేశించారు. వలస వెళ్లిన ఓటర్ల వివరాలను కూడా కుటుంబ సభ్యుల ద్వారా సేకరించాలని సూచించారు.టెలికాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డీఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, జిల్లా పరిషత్ సీఈఓ రమణారెడ్డి, డీఆర్డీఏ పీడీ రమణారెడ్డి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, ఆదోని ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నలుగురు అంతరజిల్లా దొంగలు అరెస్ట్

● రూ.57 లక్షల విలువైన బంగారం,వెండి స్వాధీనం ● ఇంటి చోరీల కేసులను ఛేదించిన కాకినాడ పోలీసులు ● పరారీలో మరో నిందితుడి కోసం గాలింపు ● కేసు ఛేదించిన పోలీసు బృందాన్ని అభినందించిన ఎస్పీ బిందు మాధవ్





**కాకినాడ మన జనప్రగతి జూన్ 30:**–ఇటీవల జిల్లాలో జరిగిన ఇంటి చోరీల కేసులను కాకినాడ జిల్లా పోలీసులు ఛేదించి నలుగురు అంతరజిల్లా నేరస్తులను అరెస్ట్ చేయగా, ఒక బాల నేరస్తుడిని అదుపులోకి తీసుకున్నారు. పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలింపు కొనసాగుతోందని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ తెలిపారు.మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ, నిందితుల వద్ద నుంచి 380.70 గ్రాముల బంగారం, 2.854 కిలోల వెండి, ఒక ల్యాప్‌టాప్ సహా మొత్తం రూ.57 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. అలాగే బిక్కవోలు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మరో కేసుకు సంబంధించి 46 గ్రాముల బంగారాన్ని తణుకులోని మనప్పురం గోల్డ్ ఫైనాన్స్ శాఖ నుంచి రికవరీ చేయాల్సి ఉందని తెలిపారు. అరెస్టయిన వారిలో కాకినాడ జగన్నాథపురానికి చెందిన ధర్మాడి దుర్గాప్రసాద్ (32), అనపర్తి మండలం బలభద్రపురానికి చెందిన గొర్రిపూడి వెంకటరమణ (43), కుతుకులూరుకు చెందిన పాసి శేఖర్ (24), తాడేపల్లిగూడెం కాకర్లపూడికి చెందిన గేదెల మహేష్ (30) ఉన్నారు. ఒక బాల నేరస్తుడిని అదుపులోకి తీసుకోగా, కాకినాడ గోలీలపేటకు చెందిన చుక్క ప్రశాంత్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. విచారణలో నిందితులు రాత్రి వేళల్లో తాళాలు వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడుతున్నట్లు తేలిందన్నారు. కోరంగి గ్రామ శివాలయం సమీపంలో వీరిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు.ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ ప్రజలకు సూచించారు. అవసరమైన చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా దొంగతనాల నివారణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాఠశాల విద్యార్థుల రవాణాపై కూడా ఎస్పీ స్పందించారు. ఆటోల్లో పరిమితికి మించి విద్యార్థులను తరలించవద్దని ఆటో డ్రైవర్లకు సూచించడంతో పాటు, తల్లిదండ్రులు కూడా ఇందుకు సహకరించాలని కోరారు.కేసు ఛేదనలో విశేష కృషి చేసిన కాకినాడ సబ్‌డివిజనల్ పోలీసు అధికారి పాటిల్ దేవ్‌రాజ్ మనీష్, ఇంద్రపాలెం ఎస్ఐ ఎం. వీరబాబు, క్రైమ్ ఎస్ఐ బి. వెంకటేశ్వర్లు, క్రైమ్ సిబ్బంది కే. గోవిందరావు, ఆర్. శ్రీనివాసరావు, కె.ఎస్. వర్మ, ఎల్. అజయ్ కుమార్, ఎస్. ఆంజనేయస్వామి, ఎస్. బంగారు రాజు, ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ సిబ్బంది పి.ఎల్.వి. వి.ఎస్. ప్రసాద్, వై. రమేష్, ఎం.డి. మొయిన్, సి.హెచ్. సూర్యతేజలను ఎస్పీ అభినందించారు.

# విద్యార్థుల డ్రాప్‌అవుట్‌ల తగ్గింపుపై ప్రత్యేక దృష్టి

## సీజనల్ హాస్టళ్లు,మౌలిక వసతుల బలోపేతానికి చర్యలు

## విద్యాశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి ఆదేశాలు



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూన్ 30:**–జిల్లాలో విద్యార్థుల నమోదు,హాజరు, ఉత్తీర్ణత శాతాన్ని పెంచడంతో పాటు డ్రాప్‌అవుట్‌లను తగ్గించేందుకు విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పాఠశాల విద్యాశాఖ హై లెవల్ కమిటీ సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో వెయ్యికి పైగా విద్యార్థులు ఉన్న 60 పాఠశాలల్లో 20 కర్నూలు జిల్లాలోనే ఉండటం జిల్లాకు ప్రత్యేకత అని తెలిపారు. పశ్చిమ ప్రాంతంలో ఉపాధి కోసం కుటుంబాలు వలస వెళ్లడం వల్ల విద్యార్థుల చదువుకు అంతరాయం కలుగుతోందని పేర్కొన్నారు.వలస కుటుంబాల విద్యార్థుల కోసం సీజనల్ హాస్టళ్లను ముందుగానే సిద్ధం చేసి సమర్థవంతంగా నిర్వహించాలని, అధికారులు వాటిని నిరంతరం తనిఖీ చేయాలని ఆదేశించారు. బీసీ వెల్ఫేర్ హాస్టళ్లు, కేజీబీవీల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో ఇప్పటికే నాలుగు వేల మంది డ్రాప్‌అవుట్ విద్యార్థులను తిరిగి విద్యలోకి తీసుకురావడంతో పాటు ఉత్తీర్ణత శాతాన్ని ఐదు శాతం మేర పెంచినట్లు తెలిపారు.పాఠశాలల్లో దెబ్బతిన్న భవనాల మరమ్మతులు, అదనపు తరగతి గదులు, గ్రీన్ బోర్డులు, ఫర్నిచర్, మరుగుదొడ్లు, వంటశాలలు, ప్రహరీ గోడలు వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మోడల్ స్కూళ్ల ఏర్పాటుకు రూ.140 కోట్ల పరిపాలనా అనుమతులు లభించాయని తెలిపారు.పేదరికం, వలసలు, బాల్యవివాహాలు, టీనేజ్ గర్భధారణ వంటి సమస్యలు విద్యార్థుల విద్యపై ప్రభావం చూపుతున్నాయని పేర్కొంటూ, బాలికల హాజరు, ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ, పెండింగ్ మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేసి విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపర్చాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# ప్యానెల్ న్యాయ వాదులకు, ప్యారా లీగల్ వాలంటీర్లకు వారి విధులు బాధ్యతలుపై శిక్షణ.




**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూన్ 30:** –ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ వారి ఆదేశాల మేరకు మంగళవారం కర్నూల్ జిల్లా న్యాయ సేవ సదన్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి ఆధ్వర్యంలో ప్యానెల్ న్యాయవాదులకు, మరియు ప్యారా లీగల్ వాలంటీర్లకు వారి విధులు, విధివిధానాలు, బాధ్యతలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ప్యానెల్ న్యాయ వాదులు కక్షి దారులకు సత్వరమే అందించడంలో తోడ్పడాలని కోరారు. ప్యానెల్ న్యాయవాదులు అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం అందించడం వారి చట్టపరమైన సమస్యలను పరిష్కరించడము లో సహకారం అందించాలని కోరారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం 1987 ప్రకారం ప్యానెల్ ప్యారా లీగల్ వాలెంటీర్స్ పనిచేస్తారని తెలిపారు. ప్యారా లీగల్ వాలంటీర్స్ ప్రవర్తన నియమావళిని పాటిస్తూ బాధితుల ప్రయోజనాలు కాపాడాలని తెలిపారు. ప్యారా లీగల్ వాలంటీర్లు సమాజంలోని సామాన్య ప్రజలకు మరియు న్యాయ సేవ సంస్థలకు మధ్య వారిదిగా వ్యవహరించాలని తెలిపారు. జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ 2009 పథకం ప్రకారం బలహీన వర్గాలకు న్యాయసహాయ మందేలా చూడడంలో కీలకపాత్ర పోషించాలని తెలిపారు.న్యాయ సహాయం మరియు మార్గదర్శకత్వం - సాధారణ ప్రజలు మరియు తాలూకా మరియు జిల్లా న్యాయ సంస్థల మధ్య వారిదిగా పని చేయాలని తెలిపారు .న్యాయపరమైన సమస్యలు ఉన్నవారికి ప్రాథమిక సలహాలు ఇవ్వడం కౌన్సిలింగ్ చేయడము ఎవరైనా న్యాయ సహాయం కోసం అభ్యర్థిస్తే అధికార సంస్థ కార్యాలయానికి వారిని తీసుకెళ్లడం మరియు దరఖాస్తు చేసుకోవడంలో సహాయపడాలని తెలిపారు. అనంతరం లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ శివరామచంద్రరావు మాట్లాడుతూ ప్యారా లీగల్ వాలంటీర్స్ పెండింగ్లో ఉన్న కేసులను లోక్ అదాలత్ ద్వారా రాజీమార్గంలో పరిష్కరించుకోవడంలో ప్రజలకు అవగాహన కల్పించడం మరియు ప్రోత్సహించడము చిన్నచిన్న వివాదాలు అనగా భూమి వివాదాలు కుటుంబ వివాదాలు స్థానిక స్థాయిలో న్యాయస్థానానికి వెళ్లకుండానే సామరస్యకంగా పరిష్కరించడానికి ప్రయత్నించాలని తెలిపారు. ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, సామాజిక కార్యకర్తలు, న్యాయవిద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, విద్యార్థులు మొదలగువారు ప్యార లీగల్ వాలంటీర్లుగా న్యాయ సేవ అధికార సంస్థలో పనిచేయవచ్చు అని తెలిపారు. ప్యానెల్ న్యాయ వాదులు మరియు ప్యారా లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

మన జనప్రగతి
తెలుగు దినపత్రిక
01 - 07 - 2026

# వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమం

**● వెంకట రమణ జ్ఞాపకార్థం నిరాశ్రయులకు సహాయం**



**సిద్ధవటం మన జనప్రగతి జూన్ 30:**-మండలంలోని మాధవరం-1 గ్రామానికి చెందిన మన ఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రాయచోటికి చెందిన బాలిపోగు వెంకట రమణ వర్ధంతి సందర్భంగా మంగళవారం సేవా కార్యక్రమం నిర్వహించారు. ఆయన జ్ఞాపకార్థం కుటుంబ సభ్యుల సహకారంతో కొత్త మాధవరం సమీపంలోని కాశినా యన వృద్ధాశ్రమంలో ఉన్న నిరాశ్రయులు, వృద్ధులకు టవల్స్, మధ్యాహ్న భోజనం, పండ్లు, ఎనర్జీ డ్రింక్స్, బ్రెడ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ అవ్వారు రవిశంకర్ మాట్లాడుతూ వెంకట రమణ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఆశ్రమ నిర్వాహకులు, సంస్థ సభ్యులు పుత్తా సుధీర్ రాయల్, శ్రీరాందాసు వెంకట్, రాటాల రామయ్య, సామల చెంగయ్య, మామిళ్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

# పండ్ల తోటల పెంపకంతో రైతులకు లాభాలు

**● ఉపాధి హామీ ద్వారా ఉచితంగా మొక్కల పంపిణీపై అవగాహన**






**సిద్ధవటం మన జనప్రగతి జూన్ 30:**-పట్టాదారు భూమి కలిగిన రైతులు పండ్ల తోటల పెంపకం చేపట్టి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఉపాధి హామీ ఏపీవో నరసింహులు సూచించారు.మండలంలోని టక్కోలి గ్రామం ఎస్సీ కాలనీలో నివాసముంటున్న రైతులకు మంగళవారం పండ్ల తోటల పెంపకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా గులాబీ, మల్లె, మునగ, డ్రాగన్ ఫ్రూట్ వంటి మొక్కలను రైతుల పొలాల్లో నాటుకునే అవకాశం ఉందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఐదు ఎకరాలు లేదా అంతకంటే తక్కువ భూమి ఉన్న రైతులు ఉపాధి హామీ ద్వారా 100 శాతం ఉచితంగా లబ్ధి పొందవచ్చని తెలిపారు. ఐదు ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతులు ఉద్యాన శాఖ ద్వారా ప్రయోజనం పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ రమణయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయాలి

**- బీఎల్ఓలు ఇంటింటి సర్వే వేగవంతం చేయాలని తహసీల్దార్ సూచన**



**సిద్ధవటం మన జనప్రగతి జూన్ 30:**-ఎస్ఐఆర్ ప్రక్రియను బీఎల్ఓలు వేగవంతం చేసి ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని సిద్ధవటం తహసీల్దార్ విజయ్‌కుమార్ సూచించారు. మండలంలోని టక్కోలు గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను అందించి, వాటిని జూలై 14వ తేదీలోగా సేకరించి ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియలో వెనుకబాటు ఉందని, బీఎల్ఓలు తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

# కేఓఆర్ఎం కళాశాలలో డిప్లొమా విద్యార్థులకు జాబ్ మేళా

**● 21 మంది విద్యార్థులకు ఉద్యోగాలు..ఉజ్వల భవిష్యత్తుకు శ్రీకారం**



**కడప మన జనప్రగతి జూన్ 30:**-కడప నగరంలోని కేఓఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో డిప్లొమా విద్యార్థుల కోసం మంగళవారం నిర్వహించిన ఉద్యోగ నియామక కార్యక్రమం విజయవంతమైంది. ఈక్లాట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్యాంపస్ డ్రైవ్‌లో పలువురు విద్యార్థులు పాల్గొనగా, మొత్తం 21 మంది వివిధ సంస్థల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఈక్లాట్ సంస్థ వ్యవస్థాపకులు క్లెయిమన్స్ థోబియాస్ మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సంభాషణా నైపుణ్యాలు, సానుకూల దృక్పథం, నిరంతర అభ్యాసం విజయానికి కీలకమని విద్యార్థులకు సూచించారు. అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ తమ నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకోవాలని ఆకాంక్షించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.సిద్ధేశ్వరరావు మాట్లాడుతూ..ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. వారు తమ వృత్తి జీవితంలో మరిన్ని విజయాలు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఒకే నియామక కార్యక్రమంలో 21 మంది డిప్లొమా విద్యార్థులు ఉద్యోగాలు పొందడం కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు.కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీమతి ఎస్. లిఖితా రెడ్డి,శిక్షణ మరియు ఉద్యోగ నియామక అధికారి ఎస్.రెడ్డి మురళి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొని ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే జ్వరాలకు చెక్

**మలేరియా నివారణపై అవగాహన కార్యక్రమం**




**సిద్ధవటం మన జనప్రగతి జూన్ 30:**-ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిద్ధవటం మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు సూచించారు. పి. కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రంగ లక్ష్మి ఆధ్వర్యంలో మూలపల్లి, సంటిగారిపల్లె గ్రామాల్లో మలేరియా వ్యతిరేక వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ ఆడ అనాఫిలిస్ దోమల ద్వారా మలేరియా వ్యాపిస్తుందని, జ్వరం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ వైద్యశాలలో రక్తపరీక్షలు చేయించుకుని చికిత్స పొందాలని తెలిపారు. మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి వ్యాధుల నివారణకు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. దోమల నివారణకు దోమ తెరలు వినియోగించడం, శుభ్రమైన నీరు తాగడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ లక్ష్మీనరసమ్మ, సూపర్వైజర్లు మౌలాలి, శారదాదేవి, హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జూలై 3న కడప జిల్లా జూనియర్ షూటింగ్ బాల్ జట్ల ఎంపికలు

**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూన్ 30:**కడప జిల్లా జూనియర్ (బాలబాలికల) షూటింగ్ బాల్ జట్ల ఎంపికలు జూలై 3వ తేదీన పులివెందులలో నిర్వహించనున్నట్లు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు.అసోసియేషన్ ప్రెసిడెంట్ చల్లా రాజగోపాల్, కార్యదర్శి బి.అనిల్ కుమార్, మరియు శౌరి కుమార్ సంయుక్తంగా విడుదల చేసిన పత్రికా ప్రకటన వివరాల ప్రకారం జూలై 3వ తేదీ శుక్రవారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పులివెందులలోని వైయస్సార్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు ఈ ఎంపికలు జరుగుతాయని తెలిపారు. 01-04-2007,2008, మరియు 2009 సంవత్సరాల మధ్య జన్మించిన జిల్లాలోని ఆసక్తి గల బాలబాలికలు (క్రీడాకారులు) ఈ ఎంపికల్లో పాల్గొనడానికి అర్హులు అని ఈ ట్రయల్స్‌లో ప్రతిభ కనబరిచి ఎంపికైన క్రీడాకారులు జూలై 11,12 తేదీల్లో పులివెందుల వైయస్సార్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదికగానే జరగబోయే రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల జూనియర్ షూటింగ్ బాల్ పోటీల్లో కడప జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తారని అసోసియేషన్ నిర్వాహకులు స్పష్టం చేశారు.జిల్లాలోని ప్రతిభావంతులైన షూటింగ్ బాల్ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# శ్రీ రెడ్డెమ్మ తల్లి హుండీ ఆదాయం రూ.7.27 లక్షలు



**గుర్రంకొండ మన జనప్రగతి జూన్ 30:**-అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలం చెర్లోపల్లి గ్రామంలోని శ్రీ రెడ్డెమ్మ దేవత దేవస్థానానికి సంబంధించిన హుండీల లెక్కింపు మంగళవారం నిర్వహించారు. గత మూడు నెలల కాలానికి సంబంధించిన హుండీ ఆదాయంగా రూ.7,27,498 నగదు, 16 గ్రాముల 100 మిల్లీగ్రాముల బంగారం, 835 గ్రాముల వెండి లభించినట్లు దేవస్థాన అధికారులు తెలిపారు.హుండీ ద్వారా వచ్చిన నగదును ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు, వాయల్పాడు శాఖలో జమ చేశారు. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని దేవాదాయ శాఖ తనిఖీ అధికారి ఎస్. శశికుమార్ పర్యవేక్షణలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ లంకిపల్లి రాజన్న నాయుడు, పాలకమండలి సభ్యులు, అర్చకులు, బ్యాంకు సిబ్బంది, దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. హుండీ లెక్కింపు కార్యక్రమం ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించినట్లు దేవస్థానం చైర్మన్ రాజన్న నాయుడు, ఈవో మంజుల తెలిపారు.

# 'మిషన్ లైఫ్2026'లో కృషి విజ్ఞాన కేంద్రం సందర్శించిన విద్యార్థులు

**● సేంద్రియ వ్యవసాయం,పర్యావరణ పరిరక్షణపై అవగాహన**



**కలికిరి మన జనప్రగతి జూన్ 30:**-కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఎకో క్లబ్స్ ఫర్ మిషన్ లైఫ్2026' కార్యక్రమంలో భాగంగా కలికిరి ఇందిరమ్మ కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (టి. చదివేవాండ్లపల్లి) 9వ తరగతి విద్యార్థులు మంగళవారం కలికిరి కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ కె. మంజుల విద్యార్థులకు కేంద్రం ద్వారా రైతులు, మహిళలు, గ్రామీణ యువతకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలు, సేంద్రియ వ్యవసాయం, సుస్థిర వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. వర్మీ కంపోస్ట్ తయారీ విధానం, అందులోని స్థూల, సూక్ష్మ పోషకాల ప్రాధాన్యం, వివిధ పంటల్లో వాటి వినియోగంపై వివరించారు.వరి సాగులో పశువుల ఎరువు, అజోస్పిరిల్లం,పీఎస్‌బీ, కేఎస్‌బీ వంటి జీవ ఎరువుల వినియోగంతో నాణ్యమైన దిగుబడులు సాధిస్తున్నట్లు తెలిపారు. ఈ సేంద్రియ సాగు విధానాలను జిల్లాలోని రైతులకు శిక్షణల ద్వారా విస్తృతంగా పరిచయం చేస్తూ, లాభదాయక వ్యవసాయం వైపు మార్గనిర్దేశం చేస్తున్నట్లు చెప్పారు.అనంతరం విద్యార్థులకు వర్మీ కంపోస్ట్ యూనిట్, ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ సిస్టమ్, షేడ్ నెట్, అజోల్లా యూనిట్, కస్టమ్ హైరింగ్ సెంటర్, సాయిల్ టెస్టింగ్ ల్యాబొరేటరీలను సందర్శింపజేసి వాటి ఉపయోగాలను శాస్త్రవేత్తలు వివరించారు.గైడ్ టీచర్ జానం సుజాత మాట్లాడుతూ విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ, సేంద్రియ వ్యవసాయం, ప్రకృతి వనరుల సంరక్షణపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.కార్యక్రమంలో సబ్జెక్ట్ మ్యాటర్ స్పెషలిస్టులు డాక్టర్ కె. మాధురి, డాక్టర్ వై.పీరుసాహెబ్,ఎస్.సోమశేఖర్ బాబు, సి.శరత్ కుమార్ రెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ రమణతో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం మాజీ కౌన్సిలర్ దాతృత్వం

**● సొంత నిధులతో వీధి దీపాలు ఏర్పాటు చేసిన కోడి రమణ**





**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూన్ 30:**స్థానిక ప్రజల సమస్యలపై పులివెందుల మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కోడి రమణ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు.అధికారుల నిర్లక్ష్యంతో చీకటిలో మగ్గుతున్న వీధికి తన సొంత నిధులతో వెలుగులు నింపారు.పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక ఎస్బీఐ కాలనీ మరియు తదితర ప్రాంతాల్లో నాలుగు రోజుల క్రితం భారీ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించింది.ఈ ప్రమాదంలో ఆయా ప్రాంతాల్లోని వీధి దీపాలు పూర్తిగా కాలిపోయాయి.రాత్రి వేళల్లో కాలనీలు చీకటమయం కావడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.వీధి దీపాలు కాలిపోవడంపై స్థానిక ప్రజలు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు.అయితే మున్సిపల్ కార్యాలయంలో ప్రస్తుతం వీధి దీపాల కొరత ఉందనే సాకుతో అధికారులు ఈ సమస్యను పూర్తిగా పక్కనబెట్టారు. అధికారుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో కాలనీవాసులు అసహనం వ్యక్తం చేశారు.ఈ విషయం తెలుసుకున్న 21వ వార్డు మాజీ కౌన్సిలర్ కోడి రమణ వెంటనే స్పందించారు.మున్సిపల్ అధికారుల కోసం వేచి చూడకుండా,ప్రజల ఇబ్బందులను తొలగించడమే ధ్యేయంగా ఆయన ముందడుగు వేశారు.తన సొంత నిధులతో నూతన వీధి దీపాలను (ఎల్ ఈ డి లైట్లను) కొనుగోలు చేసి,వెలగని వీధి దీపాల స్థానంలో వాటిని ఏర్పాటు చేయించారు. సమస్యను సకాలంలో గుర్తించి,సొంత ఖర్చులతో వీధి దీపాలు వేయించి కాలనీల్లో వెలుగులు నింపిన మాజీ కౌన్సిలర్ కోడి రమణకు ఎస్బీఐ కాలనీ మరియు 21వ వార్డు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మెడికవర్లో నూతన డయాలిసిస్,మిషన్ల విభాగాన్ని ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్





**కాకినాడ మన జనప్రగతి జూన్ 30:**-మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడలో నూతనంగా ఏర్పాటు చేసిన డయాలిసిస్ విభాగాన్ని మంగళ వారం బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడ ప్రజలకు నాణ్యమైన మరియు ఆధునిక వైద్య సేవలను అందిస్తూ విశ్వాసాన్ని సంపాదించుకుం దన్నారు.ముఖ్యంగా ట్రాన్స్‌ప్లాంట్ సేవలు, అరుదైన వ్యాధులకు చికిత్సలు మరియు అత్యాధునిక వైద్య సదుపాయాలను తక్కువ ఖర్చుతో అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. కాకినాడ జిల్లా ప్రజలకు ఎన్టీఆర్ వైద్య సేవ, ఆయుష్మాన్ భారత్ పథకాల ద్వారా నాణ్యమైన వైద్య సేవలను అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.నూతన డయాలిసిస్ విభాగం ద్వారా కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న రోగులకు మరింత మెరుగైన చికిత్స అందుతుందని,మెరుగైన క్యాన్సర్ వైద్య సేవలు,గుండె సంబంధిత మెదడు, వెన్నుముక సంబంధిత వైద్య సేవలు, అన్ని సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో ఉండటంస్థానిక ప్రజలకు ఇది ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మెడికవర్ కాకినాడ సెంటర్ హెడ్ నందికోళ్ల అంజిబాబు మాట్లాడుతూ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించడమే మెడికవర్ హాస్పిటల్స్ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వర రావు, బీజేపీ ప్రతినిధి నాని, మెడికవర్ హాస్పిటల్స్ యాజమాన్యం, వైద్యులు, సిబ్బంది, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పైన విమర్శలు** రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రులలో సౌకర్యాలు లేకపోవడంతో రోగులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అవేమి పట్టించుకోకుండా ఒక ప్రైవేటు ఆసుపత్రిలో పరికరాలు ప్రారంభించడం పట్ల పలువురు ఆసుపత్రికి చికిత్స కోసం చేరిన రోగులు వారి తాలూకు బంధువులు మాధవ్ పైన విమర్శలు గుప్పించారు. ప్రభుత్వ ఆసుపత్రులను మాధవ్ సందర్శిస్తే అక్కడ సమస్యలు, రోగులు పడుతున్న ఇబ్బందులు, ఏ విధంగా వైద్యం అందుతుందో తెలుస్తాయంటూ పలువురు బాహాటంగా విమర్శించారు.

## ఏవీబీ పురం స్థానికుల సమస్యలను ప్రభుత్వ అధికారులు వెంటనే పరిష్కరించాలి

**● జనసేన నాయకులు ప్రేమ కుమార్**




**కూకట్ పల్లి మన జనప్రగతి జూన్30:** –ఏవీబీ పురం వాసుల పిలుపు మేరకు నియోజక వర్గం జనసేన పార్టీ కంటెస్ట్ ఎంఎల్ఏ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ కాలనీ వెల్లి ప్రెసిడెంట్ సింహాద్రి , ప్రధాన కార్యదర్శి వెంకట్ రావు మరియు స్థానికులు తో కలిసి కాలనీ లో తిరుగుతూ అక్కడ నివాసం ఉంటున్న వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ఏవీబీ పురం లో మోరీలు నిత్యం పొంగుతున్నాయని, వర్షకాలం మరి ఎక్కువ సమస్యగా ఉందని, సుమారు వంద కుటుంబాలు నివాసం ఉంటున్న సెంట్ . రిటా హై స్కూల్ వెనుక,రోడ్ నంబర్ – 11 లో మంజీర మరియు డ్రైనేజీ సౌకర్యం లేకపోవడం బాధాకరం అని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు స్పందించి వెంటనే సమస్యలను పరిష్కరించి నివాసులకు ఊరట నివ్వాలని కోరారు . ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, శివశంకర్ కాలనీ ఆర్. వాసు,గోవింద్,లక్ష్మీనారాయణ,బాబూరావు భాస్కర్ రావు,తిరుపతి,ప్రసాద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రవర్మ సేవలు అభినందనీయం: సిద్ధవటం ఎంపీడీఓ ఫణి రాజకుమారి



**సిద్ధవటం మండలం జనప్రగతి జూన్ 30:** –ప్రభుత్వ ఉద్యోగంలో 43 సంవత్సరాల పాటు సుదీర్ఘ సేవలు అందించి, డిప్యూటీ ఎంపీడీఓగా పదవీ విరమణ పొందిన దొమ్మరాజు రవీంద్రవర్మ సేవలు ఎంతో అభినందనీయమని సిద్ధవటం ఎంపీడీఓ ఫణి రాజకుమారి కొనియాడారు. మంగళవారం సిద్ధవటం ఎంపీడీఓ కార్యాలయ సభాభవనంలో రవీంద్రవర్మ పదవీ విరమణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ..రికార్డ్ అసిస్టెంట్‌గా ప్రస్థానాన్ని ప్రారంభించి,అంకితభావంతో,సౌమ్యుడిగా ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఆయన శేష జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ మెహతాబ్ యాస్మిన్, కార్యాలయ ఏఓ సోమశేఖర్, ఏపీఓ నరసింహులు, పంచాయతీ కార్యదర్శులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొని రవీంద్రవర్మను ఘనంగా సత్కరించారు.

## శోభాయమానంగా ఐసీడీఎస్ ఉద్యోగిని ఎన్.శోభారాణి పదవీ విరమణ వేడుక




**కడప మన జనప్రగతి జూన్ 30:** –కడప నగరంలోని ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఐసీడీఎస్ కడప అర్బన్ ప్రాజెక్టులో సుదీర్ఘకాలం సేవలందించిన ఉద్యోగిని ఎన్. శోభారాణి పదవీ విరమణ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్‌లో ఆమెతో కలిసి పనిచేసిన అధికారులు, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, సన్నిహితులు పెద్ద సంఖ్యలో హాజరై ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్. శోభారాణి మాట్లాడుతూ, గత 40 సంవత్సరాలుగా పలు మండలాల్లో సేవలందిస్తూ తన శక్తిమేర ప్రజలకు మేలు చేయడానికి కృషి చేశానని తెలిపారు. ఉద్యోగ జీవితంలో తనకు సహకరించిన అధికారులు, సహోద్యోగులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. తన పదవీ విరమణ సందర్భంగా ఇంతటి ఘనమైన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించిన సహోద్యోగులు, అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు సహోద్యోగులు శోభారాణితో తమకు ఉన్న అనుబంధాన్ని, ఆమె సేవలను స్మరించుకున్నారు. అనంతరం శోభారాణి, ఆమె భర్త శామ్యూల్‌కు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఆప్యాయ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.

## జనసేన కమిటీ పదవులకు దరఖాస్తుల వెల్లువ

**● నిర్మాణ సారధుల కమిటీ సభ్యులు దాసరి రవిశంకర్**

**● నాయకులు,కార్యకర్తల నుంచి విశేష స్పందన**

**● కడప పార్లమెంటు పరిధిలో కొనసాగుతున్న ప్రక్రియ**



**వేంపల్లె మన జనప్రగతి జూన్ 30:** –జనసేన పార్టీ కమిటీ పదవుల భర్తీ ప్రక్రియకు నాయకులు, కార్యకర్తల నుంచి విశేష స్పందన లభిస్తోంది. పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కడప పార్లమెంటు పరిధిలో పార్టీ నిర్మాణ సమాచార సేకరణ కార్యక్రమంతో పాటు కమిటీ పదవుల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు నిర్మాణ సారధుల కమిటీ సభ్యుడు దాసరి రవిశంకర్ తెలిపారు. కడప పట్టణంలోని హరిత రెస్టారెంట్‌లో కడప పార్లమెంటు నిర్మాణ సమాచార సేకరణ కమిటీ పరిశీలకుడు చిలకం మధుసూదన్ రెడ్డి సమక్షంలో దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోందన్నారు. మంగళవారం ఉదయం కమలాపురం, మధ్యాహ్నం మైదుకూరు నియోజకవర్గాలకు చెందిన జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై దరఖాస్తులు సమర్పించినట్లు వెల్లడించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో సమర్థవంతమైన కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని, అందులో భాగంగానే అర్హత, ఆసక్తి ఉన్న నాయకులు, కార్యకర్తలకు అవకాశం కల్పిస్తున్నట్లు రవిశంకర్ తెలిపారు. కమలాపురం, మైదుకూరు నియోజకవర్గాల నుంచి వచ్చిన స్పందన పార్టీపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. కడప పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో దశలవారీగా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కొనసాగుతుందని, పార్టీ అభివృద్ధికి సేవ చేయాలనే ఉద్దేశంతో ముందుకు వచ్చే ప్రతి కార్యకర్తకు సముచిత ప్రాధాన్యం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పార్లమెంటు కమిటీ సమాచార సారధులు నందకిశోర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి: మండల తహసీల్దార్ క్రాంతి కుమార్



**రాయచోటి స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూన్ 30:** –విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని లక్కిరెడ్డిపల్లి మండల తహసీల్దార్ క్రాంతి కుమార్ సూచించారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లి ఎంపీపీ మెయిన్ స్కూల్‌లో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు రాజశేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలకలు, పెన్నులు, పెన్సిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తహసీల్దార్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ, గురువులు బోధించే విద్యను శ్రద్ధగా అభ్యసించి క్రమశిక్షణతో ముందుకు సాగితే ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు రాజశేఖర్ మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీకి సహకరించిన రాయచోటి వీరభద్రస్వామి దేవాలయ కార్యనిర్వహణ అధికారి డి.వి.రమణారెడ్డి, మురళి సైనిక్ కోచింగ్ సెంటర్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్,మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అమరావతి, ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, సువర్ణముఖి, రోజిమ్మ, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి: యనుముల మదన్ మోహన్



**రాయచోటి స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూన్ 30:** –ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన హక్కు అని లక్కిరెడ్డిపల్లె మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యనుముల మదన్ మోహన్ అన్నారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లె మండలం దపేపల్లి గ్రామంలో నిర్వహించిన ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో, రాష్ట్ర రవాణా, క్రీడలుయువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఓటరు తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, అర్హులైన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఓటు హక్కు నమోదు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించాలని, బీఎల్‌వోలు, బూత్ ఇన్‌చార్జ్‌లు సమన్వయంతో ఎలాంటి అభ్యంతరాలు లేకుండా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్, కృష్ణమోహన్ రెడ్డి, మాజీ సర్పంచులు లక్ష్మీనారాయణ, కేశవయ్య, బూత్ ఇన్‌చార్జ్ బాలే పెద్దిరెడ్డి యాదవ్, గ్రామ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు పకీరయ్య, మురళి రెడ్డి, ఓబులేసు, ఆనందు, ఆదిరెడ్డి, దొడ్ల వెంకటేశు, నాగమణి, యోగాంజుల రెడ్డి, కిరణ్, రమేష్, రామానుజన్ రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రైతన్నలకు ఎరువుల సరఫరాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం

**● రాష్ట్ర కాంగ్రెస్ మీడియా సెల్ చైర్మన్ డాక్టర్ ఎన్.తులసి రెడ్డి విమర్శ**



**వేంపల్లె మన జనప్రగతి జూన్ 30:**– రైతన్నలకు ఎరువుల సరఫరాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని మాజీ ఎంపీ రాష్ట్ర కాంగ్రెస్ మీడియా సెల్ చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. ఎరువులు కూడా సరఫరా చేయలేని చేతగాని, దద్దమ్మ,పనికిమాలిన రైతు వ్యతిరేక ప్రభుత్వాలుగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం తయారయ్యాయన్నారు. వేంపల్లి లో రైతుల విజ్ఞప్తి మేరకు కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఇక్కడి పులివెందుల రోడ్డు లో ఉన్న రైతు వినిమయ కేంద్రాన్ని పరిశీలించి ఎరువుల సరఫరా, ఎరువుల ధరల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల ఎరువులు సరఫరాకు సంబంధించి ఒక యాప్ తెచ్చిందని, దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది. పొలాల్లో ఉండాల్సిన రైతులు రైతు సేవా కేంద్రాల చుట్టూ, ప్రైవేట్ ఎరువుల అంగళ్ళ చుట్టూ ఎరువుల కోసం ప్రదక్షిణాలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వెలిబుచ్చారు. యాప్ లో అనేక సాంకేతిక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని,సర్వర్ డౌన్ అయిపోతుంది అని, గత 100 సంవత్సరాలుగా ఏటి పొరంబోకులో పంటలు పండిస్తున్న భూములు కూడా యాప్ లో నమోదు కావడం లేదని ఎరువులు లభించక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనికి తోడు కౌలు రైతులకు ఎరువు లభించక ఇబ్బంది పడుతున్నారని, వ్యవసాయం ఏ విధంగా చేయాలో అర్థం కాక రైతులు తలలు పట్టుకుంటున్నారన్నారు. ఇదే పద్ధతి కొనసాగితే రాష్ట్రంలో రైతులు వ్యవసాయం చేసే పరిస్థితి ఉండదని,వ్యవసాయ ఉత్పత్తి గణనీయంగా తగ్గుతుందన్నారు . తద్వారా రాష్ట్ర స్థూల ఉత్పత్తి కూడా తగ్గుతుందని,కాబట్టి వెంటనే ప్రభుత్వం కొత్తగా తెచ్చిన యాప్ పద్ధతిని ఉపసంహరించుకొని పాత పద్ధతిలోనే రైతులకు ఎరువులు సరఫరా చేయాలన్నారు. గోరు చుట్టు పై రోకటి పోటులా ప్రభుత్వం ఇటీవల ఎరువులు ధరలు అమాంతంగా పెంచిందని,ఏడాది కాలంలోనే 50 కేజీల బస్తా మీద 500 రూపాయల నుంచి 800 రూపాయలు వరకు ధర పెరిగిందని,పెంచిన ధరలు వెంటనే తగ్గించి రైతులకు ప్రయోజనం చేకూరేలా చూడాలన్నారు. కార్యక్రమంలో కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం,పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గపు సమన్వయకర్త మూలం రెడ్డి ధ్రువకుమార్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న,తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, ఐచర్ రమణ,చిన్నకోట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డిని కలిసిన బీటెక్ రవి



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూన్ 30:** కడప జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) చైర్మన్ మరియు తెలుగుదేశం పార్టీ బద్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ మంచూరు సూర్యనారాయణ రెడ్డిని పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇరు ప్రాంతాల నియోజకవర్గాల అభివృద్ధి పనులు,తాజా రాజకీయ పరిణామాలు మరియు జిల్లాలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై ఇరువురు నేతలు కాసేపు చర్చించారు. డీసీసీబీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన సూర్యనారాయణ రెడ్డి కి బీటెక్ రవి ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య నాయకులు, నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిభ చాటిన సింహాద్రిపురం వివేకానంద హైస్కూల్ విద్యార్థి

**● ఒంగోలు ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన బి.మహమ్మద్ హాజీ అక్రమ్ ● ట్రిపుల్ ఐటీ కి శ్రీ వివేకానంద హై స్కూల్ విద్యార్థి ఎంపిక.**



**సింహాద్రిపురం మన జనప్రగతి జూన్ 30:** సింహాద్రిపురం లోని శ్రీ వివేకానంద హై స్కూల్ కు చెందిన పదవ తరగతి విద్యార్థి బి.మహమ్మద్ హాజీ అక్రమ్ ఒంగోలు ట్రిపుల్ ఐటి క్యాంపస్కు ఎంపికైనట్టు పాఠశాల కరస్పాండెంట్ కే.ఖాదర్ వలీ తెలియజేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ బి.మహమ్మద్ హాజీ అక్రం 10వ తరగతిలో 592 మార్కులు సాధించి తాలూకా థర్డ్ నిలిచాడు. తమ పాఠశాల విద్యార్థి ఐటీ లో సీటు సాధించడం పట్ల కరస్పాండెంట్ తో పాటు డైరెక్టర్ కే.జాఫర్ సాహెబ్ , హెడ్ మిస్ట్రెస్ ఎస్.షహనాజ్ బేగం మరియు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

## వేంపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రవేశాలకు రండి



**వేంపల్లె మనజనప్రగతి జూన్ 30:** వేంపల్లి పట్టణం లోని వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో 2026–27 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. ఉష శ్రీ పేర్కొన్నారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. తమ కళాశాలలో సింగిల్ మేజర్ విధానంలో బి.ఏ. (మేజర్) చరిత్ర బి.కాం. కంప్యూటర్ అప్లికేషన్స్ (మేజర్) బి.ఎస్సీ (మేజర్) రసాయన శాస్త్రంబి.ఎస్సీ (మేజర్) కంప్యూటర్ సైన్స్ బి.ఎస్సీ(మేజర్) గణిత శాస్త్రం కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు పదవ తరగతి మార్క్ లిస్ట్, ఇంటర్మీడియట్ మార్క్ లిస్ట్, టి.సి, తదితర పత్రాలతో కళాశాల కార్యాలయంలో సంప్రదించి ప్రవేశాలు పొందవచ్చునని ఆమె తెలియజేశారు.

## రాయచోటి మార్కెట్ యార్డ్‌లో ఈవీఎం గోదాము తనిఖీ

**- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**



**రాయచోటి మన జనప్రగతి జూన్ 30 :**– జిల్లాకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద 24–7 ప్రకారం నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు మాసవారీ తనిఖీల్లో భాగంగా రాయచోటి పట్టణం మార్కెట్ యార్డ్ లో ఉన్న ఈవీఎం గోదామును మంగళవారం రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈవీఎం గోడౌన్ లో అంతర్భాగాలను రాజకీయ పార్టీల సమక్షంలో గోదాము లోపల భద్రపరిచిన ఆయా ఈవీఎం యంత్రాలు బియులు, సియూలు, వివి ప్యాట్ లను, అక్కడి భద్రతా చర్యలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. అనంతరం వివిధ అంశాలలో రాజకీయ పార్టీ ప్రతినిధులు అడిగిన సందేహాలకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డిఓ ఏ. శ్రీనివాస్, తాసిల్దార్ యామిని, ఎలక్షన్ విభాగం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మన జనప్రగతి
తెలుగు దినపత్రిక
నిజం మా ధర్మం | వార్త మా వంతు | అభివృద్ధి మా లక్ష్యం
01 - 07 - 2026

# కురబలకోటలో లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు క్షేత్రస్థాయి పరిశీలన



**కురబలకోట మన జనప్రగతి జూన్ 30 :-** అన్నమయ్య జిల్లాలోని కురబలకోట రైల్వే స్టేషన్ సమీపంలో మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ (ఎంఎంఎల్పీ) ఏర్పాటు అవకాశాలపై జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణితో కలిసి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.రైల్వే భూమిలో గిడ్డంగులు, లాజిస్టిక్స్ సదుపాయాలు, సివిల్ సప్లైస్ నిల్వ కేంద్రాలు, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సదుపాయాల అభివృద్ధిపై అధికారులతో చర్చించారు. అవసరమైతే అదనపు భూసేకరణ చేపట్టే అంశాన్ని కూడా పరిశీలించారు.స్థల అనుకూలత, రైల్వే అనుసంధానం, భూసేకరణ అవసరాలపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆమోదం అనంతరం తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

# నేడు ప్రొద్దుటూరుకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూన్ 30:-** ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రొద్దుటూరులో పర్యటించనున్నారు.ఉదయం 9 గంటలకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బొల్లవరంలోని ఎన్ కన్వెన్షన్ హాలులో నిర్వహించే వైద్యుల దినోత్సవ వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై వైద్యులను అభినందించనున్నారు. అనంతరం పప్పుల బట్టి వీధిలో నిర్వహించే గంగమ్మ తల్లి శిలామయ మూర్తి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం నగరంలో జరిగే ఓ గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన తర్వాత అమరావతికి తిరుగు ప్రయాణం అవుతారని సంస్కృతి సేవా సమితి కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి, డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి సంయుక్త ప్రకటనలో తెలిపారు.

# మహిళపై బండరాయితో దాడి..తీవ్ర గాయాలు

**● కడప రిమ్స్‌కు తరలింపు ● కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు**



**సిద్ధవటం మన జనప్రగతి జూన్ 30:-**సిద్ధవటం మండలంలోని టక్కోలి బీసీ కాలనీలో ఓ మహిళపై బండరాయితో దాడి జరిగిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన బాధితురాలిని స్థానికులు వెంటనే ద్విచక్ర వాహనంలో కడప రిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.స్థానికుల వివరాల ప్రకారం,గ్రామానికి చెందిన శ్రావణి అనే మహిళపై అదే గ్రామానికి చెందిన బత్తల శివయ్య బండరాయితో తలపై దాడి చేయడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి.బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో,వంక పరంబోకు స్థలంలో చెత్త వేయడంపై కొంతమంది మహిళలను అసభ్య పదజాలంతో దూషిస్తుండగా తాను ప్రశ్నించానని,దీంతో ఆగ్రహానికి గురైన శివయ్య తనపై బండరాయితో దాడి చేశాడని పేర్కొంది.ఈ ఘటనపై మహిళ సిద్ధవటం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా,మహిళపై దాడి చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరింది.ఘటనపై ఎస్ఐ హారిక ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# బాల కార్మికుల నిర్మూలనకై ఆకస్మిక తనిఖీలు




**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూన్ 30:-**బాలల ఉచిత మరియు నిర్బంధ విద్యాహక్కు చట్టం సమర్థవంతమైన అమలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన మరియు పాఠశాల వెలుపల ఉన్న పిల్లలను విద్యా ప్రధాన ప్రవాహంలోకి తీసుకురావడం లక్ష్యంగా అన్ని సంబంధిత శాఖలు మరియు భాగస్వామ్య సంస్థలతో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ సమావేశం నిర్వహించారు. లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ రూపుమాపేల కృషి చేయాలని అధికారులకు సూచించారు. పిల్లలందరినీ బడికి వెళ్లేలా ప్రోత్సహించాలని కోరారు. అనంతరం కర్నూలు పట్టణంలో బాల కార్మికులను గుర్తించడానికి ఏర్పాటు చేసిన రెండు బృందాలకు కార్యదర్శి బి.లీల వెంకట శేషాద్రి మరియు చైర్మన్ వెంకట హరినాధ్ సంయుక్తంగా జండా ఊపి ప్రారంభించారు. డిప్యూటీ కమీషనర్ అఫ్ లేబర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ లేబర్ కమీషనర్ సాంబశివ రావు,జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద, అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాజేష్ రెడ్డి,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబెర్ మధు సుధాకర్ మరియు ఎస్ఐ నాగేంద్ర,టూ టౌన్ ఏ ఎస్ ఐ గణేష్ బాబు,తాలూకా ఏయస్ ఐ ప్రసాద్ బాబు, బచ్పన్ బచావో ఆందోళన్ ఎన్జీవో మౌనిక వారి ఆద్వర్యంలో, వీధి బాలలను గుర్తించడానికి ప్రత్యక్షంగా కదం కదిపారు. సంబంధిత శాఖ అధికారులు, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రాజెక్ట్ మేనేజర్, జాతీయ బాల శ్రమ ప్రాజెక్ట్, కర్నూలు, జిల్లా ప్రొబేషనరీ అధికారి, కౌన్సెలర్, సివిల్ సొసైటీ వారు, పోలీసు, జువెనైల్ సంక్షేమం మొదలైన అధికారుల సహకారంతో కర్నూలు పట్టణంలో రెండు బృందాలుగా వెళ్ళి కొత్త బస్టాండ్, రాజ్ విహార్, రైల్వే స్టేషన్, చిల్డ్రన్ పార్క్,బళ్లారి చౌరస్తా, గుత్తి పెట్రోల్ బంకు, బుధవారపేట మొదలగు ఏరియాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీ లలో బుధవారపేట నందు ఒకరు, గుత్తి పెట్రోల్ బంక్ ఏరియా లో ఒకరు, బళ్లారి చౌరస్తా నందు ఒక బాల కార్మికులను గుర్తించి వారి తల్లిదండ్రులకు పిలిపించి వారికీ కౌన్సిలింగ్ ఇచ్చి ముగ్గురు బాలలను వారికి అప్పగించారు. జిల్లాను బాలల స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దాడానికి సిబ్బంది అందరూ సమిష్టిగా పనిచేయాలని చెప్పారు. ఎవ్వరికైనా, ఎప్పుడైనా, ఎక్కడైనా వీధి బాలలు కనిపిస్తే లీగల్ సర్వీసెస్ టోల్ ఫ్రీ నెంబర్ 15100 లేదా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కు తెలుపవలసినదిగా కోరారు . సంబందిత శాఖల వారందరూ పాల్గొనారు.

# గుర్తు తెలియని మృతుడికి గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించిన 'మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్'



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూన్ 30:-**ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో ఉన్న గుర్తు తెలియని వ్యక్తి మృతదేహానికి ఎవరూ ముందుకు రాకపోవడంతో,"మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్" సభ్యులు మానవత్వాన్ని చాటుతూ హిందూ సంప్రదాయం ప్రకారం అంతిమ సంస్కారాలు నిర్వహించారు.రైలు ప్రమాదంలో మరణించిన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు.అయితే బంధువులు ఎవరూ గుర్తించకపోవడంతో,అంత్యక్రియలు నిర్వహించేందుకు పోలీసు సిబ్బంది మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబాహన్‌ను సంప్రదించారు. సమాచారం అందుకున్న వెంటనే ఫౌండేషన్ సభ్యులు స్పందించి, స్థానిక హిందూ స్మశానవాటికలో హిందూ సంప్రదాయం ప్రకారం గౌరవప్రదంగా అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ సుబాహన్, అశోక్ కుమార్, సతీష్, ఈశ్వర్ వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు మాట్లాడుతూ...సమాజంలో అనాథలుగా మిగిలిపోయిన వారికి కూడా గౌరవప్రదమైన అంతిమ సంస్కారాలు జరగాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు.అవసరంలో ఉన్న వారికి అండగా నిలవడం,మానవత్వాన్ని కాపాడడం తమ ఫౌండేషన్ లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ అమ్మ శరణాలయంలోని వృద్ధులకు సహాయం చేయాలనుకునే దాతలు 82972 53484, 91822 44150 నంబర్లను సంప్రదించాలని ఫౌండేషన్ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# మండలానికి 50 క్వింటాళ్ల కంది విత్తనాల మంజూరు

**కిలో రూ.63కే రైతులకు పంపిణీ: మండల వ్యవసాయ అధికారి కె.రాజు**


**తొండూరు మన జనప్రగతి జూన్ 30:-**తొండూరు మండల రైతులకు ఖరీఫ్ సాగు అవసరాల దృష్ట్యా 50 క్వింటాళ్ల కంది విత్తనాలను ప్రభుత్వం మంజూరు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి కె.రాజు తెలిపారు.మండలానికి ఎల్ఆర్‌జీ-105 మరియు ఎల్ఆర్‌జీ-133/33 రకాల కంది విత్తనాలు కేటాయించినట్లు వెల్లడించారు.వ్యవసాయ అధికారి కె.రాజు మాట్లాడుతూ..రైతులకు కంది విత్తనాలను కిలోకు రూ.63 చొప్పున సబ్సిడీ ధరకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలకు (ఆర్ఎస్‌కే) విత్తనాలను కేటాయించినట్లు చెప్పారు.కంది విత్తనాలు అవసరమైన రైతులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి విత్తనాలు పొందాలని మండల వ్యవసాయ అధికారి సూచించారు. ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులు సకాలంలో విత్తనాలను తీసుకొని సాగు పనులను ప్రారంభించాలని ఆయన కోరారు.

# వర్ధంతి సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ



**దేవనకొండ మన జనప్రగతి జూన్ 30:-**కర్నూలు జిల్లా తుగ్గలి గ్రామానికి చెందిన తుగ్గలి నాగేంద్ర తన తండ్రి సుంకన్న వర్ధంతి సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని సామాజిక సేవా కార్యక్రమంగా నిర్వహించి, గ్రామంలోని పలువురు మహిళలకు చీరలను అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బజ్జమ్మ, జెడ్పీటీసీ వరలక్ష్మి పాల్గొని నాగేంద్ర చేపట్టిన సేవా కార్యక్రమాన్ని అభినందించారు. అలాగే తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆదర్శనీయమని పలువురు పేర్కొన్నారు

# డంపింగ్ యార్డ్ రహిత మునిసిపాలిటీలే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి నారాయణ



**అమరావతి,మన జనప్రగతి జూన్ 30:-** రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలను డంపింగ్ యార్డ్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ అమలు చేస్తోందని పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పి. నారాయణ తెలిపారు. ప్రతిరోజూ ఉత్పత్తి అయ్యే ఘన వ్యర్థాలను అదే రోజు పూర్తిగా తరలించి శాస్త్రీయంగా ప్రాసెస్ చేసే విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.మంగళవారం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ అధికారులు, రాష్ట్రంలోని మునిసిపల్ కమిషనర్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఘన వ్యర్థాల నిర్వహణ, ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్ల ఏర్పాటు, చెత్త రవాణా వ్యవస్థపై చర్చించారు.విశాఖపట్నం, గుంటూరు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లకు ఇప్పటికే పలు మునిసిపాలిటీల నుంచి చెత్తను తరలించి శాస్త్రీయంగా ప్రాసెస్ చేస్తున్నట్లు అధికారులు వివరించారు. మిగిలిన ప్రాంతాల్లో తాజా చెత్తను ప్రాసెస్ చేసేందుకు కొత్త ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు.ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ, విద్యుత్ సౌకర్యాల కల్పన, చెత్త రవాణా కోసం వాహనాల కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని మునిసిపల్ కమిషనర్లకు సూచించారు.ఘన వ్యర్థాల నిర్వహణలో శాశ్వత పరిష్కారాలను అమలు చేసి రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలను డంపింగ్ యార్డ్ రహితంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

# విద్యను వ్యాపారంగా మార్చిన ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి

**● డీఈఓకు వైఎస్సార్ఎస్‌యూ వినతి**



**కడప మన జనప్రగతి జూన్ 30:-**ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న అక్రమ ఫీజులు, విద్య పేరుతో జరుగుతున్న దోపిడీలపై జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని జిల్లా విద్యార్థి విభాగం నాయకులు హెచ్చరించారు.జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో మంగళవారం వైఎస్సార్ఎస్‌యూ కడప జిల్లా విద్యార్థి విభాగం నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ)ను కలిసి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో కొనసాగుతున్న అక్రమ ఫీజుల వసూళ్లు, విద్య పేరుతో జరుగుతున్న దోపిడీపై వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...నారాయణ,శ్రీ చైతన్య,శ్రీ భాష్యం వంటి కార్పొరేట్ విద్యాసంస్థలతో పాటు కడప నగరంలోని అనేక ప్రైవేట్ విద్యాసంస్థలు కూడా పుస్తకాలు,యూనిఫామ్‌లు,షూస్మెయింటెనెన్స్ తదితర పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేల నుంచి లక్షల రూపాయలు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చాయని ఆరోపించారు.అవసరమైన మౌలిక సదుపాయాలు లేకపోయినా అన్ని సౌకర్యాలు ఉన్నట్లు ప్రచారం చేసి తల్లిదండ్రులను తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు.విద్యాశాఖ నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న విద్యాసంస్థలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గతంలో పలుమార్లు జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ సమర్థవంతమైన చర్యలు తీసుకోలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారి,జిల్లా కలెక్టర్ స్పందించి ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా విద్యార్థి సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ప్రజాస్వామ్యబద్ధమైన ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ఎస్‌యూ కడప జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు పసుపులేటి సాయి దత్త,కమలాపురం నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు గుమ్మల సాయి కుమార్ రెడ్డి,కడప నగర ఉపాధ్యక్షుడు జబ్బార్,జిల్లా ప్రధాన కార్యదర్శులు రాయుడు,మహేష్,కడప నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి విష్ణు,విద్యార్థి నాయకులు ప్రశాంత్,చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈఓ సావిత్రమ్మను సస్పెండ్ చేయాలి..!

**- సీఐటీయూ,డీవైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ డిమాండ్**

**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూన్ 30:-**ప్రొద్దుటూరు పట్టణ ఎంఈవో సావిత్రమ్మను తక్షణమే సస్పెండ్ చేసి, ఆమె వ్యవహారశైలిపై సమగ్ర విచారణ జరపాలని సీఐటీయూ,డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు.మంగళవారం ప్రొద్దుటూరులోని ఎంఈవో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి తమ ఆందోళనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ కార్యదర్శి సత్యనారాయణ,డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్,డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి విశ్వనాథ్, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి చార్లెస్ మాట్లాడుతూ..ప్రొద్దుటూరు పట్టణ ఎంఈవో సావిత్రమ్మ ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థలకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు.ఒకే పోస్టులో ఎనిమిది సంవత్సరాలుగా కొనసాగుతున్న నేపథ్యంలో దీనిపై ఉన్నతాధికారులు వివరణ ఇవ్వాలని కోరారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక ఉద్యోగి ఒకే స్థానంలో ఐదేళ్లకు మించి కొనసాగరాదని పేర్కొంటూ, ఆ నిబంధనలు ఎంఈవో సావిత్రమ్మ విషయంలో ఎందుకు అమలు కావడం లేదని ప్రశ్నించారు.ప్రొద్దుటూరు పట్టణంలోని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆరోపించారు.పాఠ్యపుస్తకాలు,యూనిఫారాలు కూడా అధిక ధరలకు విక్రయిస్తున్నప్పటికీ,సంబంధిత అధికారుల నుంచి ఎలాంటి చర్యలు కనిపించడం లేదని విమర్శించారు.కనీస మౌలిక సదుపాయాలు లేకుండానే కొన్ని విద్యాసంస్థలు భారీ ఫీజులు వసూలు చేస్తున్నా, ఎంఈవో చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఎంఈవో సావిత్రమ్మపై ఉన్న ఆరోపణలపై ఉన్నతాధికారులు వెంటనే విచారణ జరిపి,తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో తమ ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



మనజనప్రగతి
తెలుగు దినపత్రిక
నిజం మా ధర్మం | వార్త మా వంతు | అభివృద్ధి మా లక్ష్యం

01 - 07 - 2026

# తహశీల్దార్‌గా మునివేలు సేవలు ప్రశంసనీయం: ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు





**బొమ్మనహల్ మన జనప్రగతి జూన్ 30:-**ప్రజల సమస్యల పరిష్కారంలో అంకితభావంతో పనిచేసి రెవెన్యూ శాఖకు మంచి పేరు తీసుకొచ్చిన అధికారి తహశీల్దార్ మునివేలు అని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కొనియాడారు,బొమ్మనహాళ్ తహశీల్దార్ మునివేలు పదవీ విరమణ సందర్భంగా మంగళవారం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు, తహశీల్దార్‌గా బొమ్మనహల్,డి.హీరేహల్ మండలాల్లో బాధ్యతలు నిర్వహించిన కాలంలో ప్రజలతో మమేకమై,వారి సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించేందుకు కృషి చేశారని గుర్తుచేశారు,ప్రభుత్వ సేవలో ప్రజల విశ్వాసాన్ని సంపాదించడం ఎంతో గొప్ప విషయమని,ఆ విషయంలో మునివేలు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు, ముఖ్యంగా రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారం,పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ,ఇంటి పట్టాల మంజూరు,పొజిషన్ సర్టిఫికెట్ల జారీ వంటి అంశాల్లో ఆయన చురుకైన పాత్ర పోషించారని తెలిపారు, అధికారిగా మాత్రమే కాకుండా ప్రజలతో మంచి సంబంధాలు కొనసాగిస్తూ అందరికీ అందుబాటులో ఉండే విధంగా పనిచేయడం ఆయన ప్రత్యేకత అని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు,ప్రభుత్వ ఉద్యోగ జీవితంలో చూపిన నిబద్ధత, సేవాభావం యువ అధికారులకు ఆదర్శంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు,పదవీ విరమణ అనేది సేవకు ముగింపు కాదని, జీవితంలో మరో కొత్త అధ్యాయానికి ఆరంభమన్నారు, మునివేలు శేష జీవితం ఆయురారోగ్యాలతో,కుటుంబ సభ్యులతో సంతోషంగా కొనసాగాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆకాంక్షించారు, మండల సీనియర్ నాయకులు కొత్తపల్లి తిమ్మరాజు, కొత్తపల్లి మల్లికార్జున, ఎంపీపీ ముల్లంగి నారాయణస్వామి, మండల కన్వీనర్ కురుబ మల్లెన్న, కే.మహేంద్ర, మాజి మండల కన్వీనర్ బలరాం రెడ్డి,కాదలూరు మోహన్ రెడ్డి,ధనుంజయ, పయ్యావుల అనిల్, సోమనాథ్ గౌడ్,కేసప్ప,ఆనంద్, బొంబాయ్ ఈరన్న,యస్.జి.వన్నూరుస్వామి, సాగర రవిచంద్ర, సుంకన్న, సంగప్ప, నవీన్,భాస్కర్,ఏర్రిస్వామి, దివాకర్,సైకిల్ షాప్ హనుమంతు, మరియు మండల ఎంపిడివో విజయభాస్కర్,డిప్యూటీ తహశీల్దార్ రఘు,విద్యాశాఖ అధికారులు మల్లికార్జున,వీరన్న, కేజీబీవీ కళాశాల ప్రిన్సిపల్ కమలమ్మ,వ్యవసాయ అధికారి సాయికుమార్,పశు వైద్యాధికారి వెంకట రెడ్డి, వైద్యాధికారి,చల్లా శ్రీలక్ష్మి,ఈఓఆర్డి వెంకటరమణ, వెలుగు ఏపియం గంగన్న, హౌసింగ్ ఏఇ వాసంతి, ఆర్ఐ. బాలకృష్ణ, సీనియర్ అసిస్టెంట్,జూనియర్ అసిస్టెంట్, అన్ని గ్రామాల వీఆర్వోలు, వీఆర్ఏలు,రేషాన్ డీలర్లు,వివిధ శాఖ అధికారులు,పలు గ్రామాల నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన రాయదుర్గం ఏడిఏ,ఎస్.పద్మజ





**బొమ్మనహల్ మన జనప్రగతి జూన్ 30:-**ఖరీఫ్ 2026 సీజన్ ప్రారంభం కావడంతో బొమ్మనహల్ మండలంలో ఉంతకల్ క్రాస్, ఉద్దేహళ్,గ్రామాలలో ఎరువుల దుకాణాలు మరియు రైతు సేవ కేంద్రాల ద్వారా రైతులకు పంపిణీ చేయబోయే ఎరువుల నిల్వలను ఆకస్మిక తనిఖీ వాటిని పరిశీలించిన రాయదుర్గం ఏడిఏ ఎస్.పద్మజ,ఈ సందర్భంగా మండలంలో శ్రీ బాలాజీ ట్రేడర్స్, వరుణ్ ఎంటర్ప్రైజెస్ మరియు జై కిసాన్ లిమిటెడ్ వంటి దుకాణాలను తనిఖీ చేసి,ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు ఎరువుల లావాదేవీలను బిల్ బుక్కులు మరియు స్టాక్ బుక్ ద్వారా పరిశీలించారు,కొనుగోలు చేసిన రైతులను సంభాషించారు, రాష్ట్రంలో కొత్తగా ప్రవేశపెట్టిన ఏపీ ఏఐఎంఎస్,ద్వారా ఎరువులు పంపిణీ పై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు,ఎమ్మార్పీ ధరలకే ఎరువులను అమ్మాలని,కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీలర్లను హెచ్చరించారు,రైతులు వారు సాగు చేసే పంటలకు,సూచించిన ఎరువును మండలంలో ఎక్కడైనా తీసుకోవచ్చని తెలిపారు,సీజన్ కు సరిపడా ఎరువులను పంపిణీ చేయబోతున్నామని రైతులు అధైర్య పడనవసరం లేదని తెలిపారు,ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాయికుమార్,మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ప్రజలను మభ్యపెట్టేందుకే చంద్రబాబు శతావతారాలు ఎత్తుతున్నారు

**- మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూన్ 30:-**వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మంగళవారం ప్రొద్దుటూరులోని తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. మహావిష్ణువు లోక కళ్యాణం కోసం దశావతారాలు ఎత్తారని, అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలను మభ్యపెట్టేందుకు శతావతారాలు ఎత్తుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. వేషాలు మార్చుకుంటూ ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం కంటే అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు మంజూరు చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రతి ఆరు నెలలకు కొత్త పింఛన్లు మంజూరు చేసి అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకున్నామని రాచమల్లు తెలిపారు. ప్రస్తుతం 60 సంవత్సరాలు దాటిన లక్షలాది మంది అర్హులు గత 20 నెలలుగా పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నారని, దీంతో ఒక్కో లబ్ధిదారుడు దాదాపు రూ.1 లక్ష వరకు నష్టపోయారని ఆరోపించారు.ప్రజల సంక్షేమం, సమస్యల పరిష్కారం కంటే ప్రచార కార్యక్రమాలకే ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించిన ఆయన, అర్హులైన ప్రతి ఒక్కరికీ వెంటనే పింఛన్లు మంజూరు చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ జేష్టాది శారద, మాజీ మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి, మాజీ కౌన్సిలర్లు పిట్టా భద్రమ్మ, గరిశపాటి లక్ష్మీదేవి, మన్నె సత్యం, వరికూటి ఓబుళరెడ్డి, వైఎస్సార్సీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గోటూరు వెంకటేశ్, మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ మార్తల ఓబుళరెడ్డి, పట్టణ వైఎస్సార్సీపీ మహిళా అధ్యక్షురాలు చింతల దానమ్మ, గజ్జల కళావతి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఆవాస్ ప్లస్ (పీఎంఏవై-జి) గ్రామసభలు: హౌసింగ్ ఏ.ఈ వాసంతి



**బొమ్మనహల్ మన జనప్రగతి జూన్ 30:-**జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆవాస్ ప్లస్ (పీఎంఏవై-జి) 2024 సర్వేలో గల నమోదైన లబ్ధిదారుల అర్హత,అనర్హతలను ప్రతి గ్రామాలలో గ్రామసభల ద్వారా పరిశీలించి,తుది జాబితా రూపొందించేందుకు బొమ్మనహల్ మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో నేటి నుంచి ఐదవ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించనున్నట్లు మండల హౌసింగ్ ఏఈ,వాసంతి తెలిపారు. ఈ సందర్భంగా ఏఈ వాసంతి మాట్లాడుతూ..గ్రామసభల్లో సర్వేలో నమోదైన అర్హులు, అనర్హుల జాబితాలను గ్రామ ప్రజల సమక్షంలో చదివి వినిపించి అభ్యంతరాలు,సూచనలు స్వీకరించి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం తుది సిఫార్సులు చేయనున్నట్లు ఆమె తెలిపారు, కావున ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు, సంబంధిత అధికారులు,ప్రజలు తమ గ్రామానికి కేటాయించిన తేదీన గ్రామసభలకు తప్పనిసరిగా పాల్గొన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా, హౌసింగ్ ఏఈ వాసంతి కోరారు.**ఏ గ్రామాలలో ఏ తేదీన గ్రామసభలు జరుగు వివరాలు:** నేమకల్లు:04-07-2026ఉంతకల్లు: 01-07-2026బొమ్మనహల్:0 1-07-2026కురువల్లి :01-07-2026సిద్ధరాంపురం: 01-07-2026హరేశముద్రం: 01-07-2026బొల్లనగుడ్డం: 01-07-2026ఉప్పరహాల్:03-07-2026బండూరు:01-07-2026ఉద్దేహాల్:04-07-2026కొలగనహటాటs:02-07-2026ఎలంజి:03-07-2026శ్రీధరఘట్ట:03-07-2026సింగనహటాటs:01-07-2026గోనేహల్:01-07-2026గోవిందవాడ:01-07-2026కల్లుహోల్ల:01-07-2026డి.హోన్నూర్:02-07-2026లింగదహాల్:02-07-2026పైన పేర్కొన్న తేదీలలో ఆయా గ్రామాలలో గ్రామసభలు జరుగుతాయని,హౌసింగ్ ఏఈ వాసంతి.తెలియజేశారు.

# చిన్నారి నిత్విక హత్య కేసులో నిందితులకు ఉరిశిక్ష విధించాలి

- విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పావులూరి హనుమంతరావు
- బాధిత కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సాయం
- పోలీసు రక్షణ,రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్.





**లింగాల మన జనప్రగతి జూన్ 30:-**లింగాల మండలం లోపట్నూతల గ్రామానికి చెందిన చిన్నారి నిత్విక హత్య కేసులో నిందితులకు ఉరిశిక్ష విధించాలని విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పావులూరి హనుమంతరావు డిమాండ్ చేశారు. మంగళవారం విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఆయన, చిన్నారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నిత్విక తల్లిదండ్రులు రామాచారి,సృజన దంపతులను ఓదార్చి సంఘం తరఫున రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు. అలాగే వారి కుమారుడు లక్కీ విద్యాభ్యాసానికి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన హనుమంతరావు,చిన్నారి హత్య అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రామాచారి కుటుంబంపై జరిగిన దాడులు,బెదిరింపులపై పలుమార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా తగిన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. అదే నిర్లక్ష్యం కారణంగా ఈ విషాద ఘటన చోటుచేసుకుందని అన్నారు.బాధిత కుటుంబానికి, కీలక సాక్షులకు పోలీసు రక్షణ కల్పించాలని, రామాచారి కుటుంబంపై నమోదైన బైండోవర్ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించి చిన్నారి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరారు. పేద కుటుంబానికి న్యాయం జరిగే వరకు విశ్వబ్రాహ్మణ సంఘం అండగా ఉంటుందని,అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.నిందితులకు కఠిన శిక్ష పడే వరకు పోరాటం కొనసాగిస్తామని,అన్ని రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు బాధిత కుటుంబానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసాచారి,రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి దువ్వూరి నరసింహాచారి,నాగభూషణం ఆచారి, రత్నమాచారి, సోమాచారి, నెమ్మికంటి వీరబ్రహ్మం,వడ్లమాని జగదీష్,డాక్టర్ ఎస్.ఏ.సెల్వం,శేషగిరి ,సంజీవరాయుడు,గిరిఆచారి,రమణాచారి,వీరరాఘవాచార్యులు,మల్లికార్జున ఆచార్యులు పాల్గొన్నారు.

# సమదృష్టి సమన్యాయంతో విశ్వవిద్యాలయ ఉద్యోగులతో కలసి అభివృద్ధి


- నాన్ టీచింగ్ ఉద్యోగుల పదవీ విరమణ సన్మాన సభలో
- వైవియు వి.సి.ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్





**కడప మన జనప్రగతి జూన్ 30:-**సమదృష్టి సమన్యాయం సమతుల్యతతో విశ్వవిద్యాలయం అభివృద్ధి చెందుతోందని ఇందులో నాన్ టీచింగ్ ఉద్యోగులు పనిచేసే ప్రతి ఒక్కరు కీలకమేనని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు. విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాలలో బోధనేతర సిబ్బంది ఎం.షబ్బర్ అహ్మద్ ( జూనియర్ అసిస్టెంట్,ఎం.చెన్నారెడ్డి (ల్యాబ్ అసిస్టెంట్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సెంట్రల్ లైబ్రరీ)పరీక్షల నియంత్రణాధికారి) కె. నరసింహులు, (ఆఫీస్ సబార్డినేట్, అడ్మినిస్ట్రేటివ్ భవనం)తమ పదవీకాలం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా పదవీ విరమణ అభినందన సభ మంగళవారం సాయంత్రం వైవియూలోనే అన్నమాచార్య సేనేట్ హాల్లో నిర్వహించారు.ముఖ్యఅతిథిగా హాజరైన వైవియు ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ ముగ్గురు ఉద్యోగుల సేవలు విశ్వవిద్యాలయ అభివృద్ధికి తోడ్పాటు అందించాయన్నారు.అందరూ కలిసి సమిష్టిగా పనిచేసినప్పుడే సంస్థ అభివృద్ధి చెందుతుందని చెప్పారు. రిజిస్టార్ ప్రొఫెసర్ పద్మ ఉద్యోగుల సేవలను కొనియాడారు. అనంతరం వారిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో డీన్ ప్రొఫెసర్ కే గంగయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ కెఎస్ వి కృష్ణారావు, బోధన, బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పదవి విరమణ సన్మాన కార్యక్రమం



**సింహాద్రిపురం మన జనప్రగతి జూన్ 30:**సింహాద్రిపురం మండలం బలపనూరు గ్రామపంచాయతీ కార్యదర్శి అంగడి సుబ్రహ్మణ్యేశ్వరప్ప పదవి విరమణ కార్యక్రమం మంగళవారం ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి పి.శ్రీనివాస్ రెడ్డి కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుబ్రహ్మణ్యేశ్వరప్పఉద్యోగ జీవితంలో ఎన్నో గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేసిన అధికారిగా గుర్తింపు పొందారు.గ్రామస్థులతో ఆప్యాయంగా మెలుగుతూ, ప్రభుత్వ పథకాలను అర్హులకు చేరవేయడంలో చూపిన నిబద్ధత ఆయనకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిందని, అభినందిస్తూ పదవి విరమణ అనంతరం తమ కుటుంబ సభ్యులతో ప్రశాంత జీవనం గడపాలని ఆకాంక్షిస్తున్నామని తెలియజేస్తూ,వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# సబ్సిడీ విత్తన కాయలను సద్వినియోగం చేసుకోండి



**రాయచోటి స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూన్ 30:-**ఖరీఫ్ సీజన్‌కు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తన కాయలను రైతులు సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని మండల టీడీపీ అధ్యక్షుడు యనమల మదనమోహన్,మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ సూచించారు. మంగళవారం దప్పేపల్లి గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో రైతులకు సబ్సిడీపై వేరుశనగ విత్తన కాయలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఖరీఫ్ సాగుకు అవసరమైన వేరుశనగ విత్తన కాయలు, ఎరువులు రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ప్రభుత్వ సబ్సిడీ పథకాల ప్రయోజనాలను పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ అధికారులు,సచివాలయ సిబ్బంది,టీడీపీ నాయకులు ఓబులేసు,ఆంజనేయులు,పార్టీ కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం అందజేత

- బాధిత కుటుంబాలకు అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి



**చెన్నూరు మన జనప్రగతి జూన్ 30:-**చెన్నూరు మండలం గుర్రంపాడు గ్రామపంచాయతీ పరిధిలోని నజీర్‌బేగ్‌పల్లి గ్రామానికి చెందిన పత్తూరు గణేష్ గత ఏడాది విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి విద్యుత్ శాఖ తరఫున బాధిత కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా పరిహారం మంజూరైంది.సోమవారం కమలాపురం ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి బాధితుడి తండ్రి పత్తూరు గంగన్న, సోదరుడు పత్తూరు గంగాధర్‌కు రూ.5 లక్షల పరిహారం చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రమాదాల్లో కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం అందించడం తెలుగుదేశం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ముండ్ల శ్రీనివాసులు రెడ్డి, చెన్నూరు విద్యుత్ శాఖ ఏఈ రామలింగారెడ్డి, ఇందిరెడ్డి శివారెడ్డి, రామకోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మన జనప్రగతి
తెలుగు దినపత్రిక
నిజం మా ధర్మం | వార్త మా వంతు | అభివృద్ధి మా లక్ష్యం



# ఎల్‌నినో సవాళ్లకు ప్రకృతి వ్యవసాయమే పరిష్కారం!

**జిల్లాలో ఆరుతడి పంటల సాగును విస్తరించాలి: జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**

**పీఎండీఎస్, విత్తన పెల్లెటైజేషన్ విధానాలపై కేశాపురంలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాల పరిశీలన చేసిన కలెక్టరు**



**చిన్నమండెం మన జనప్రగతి జూన్ 30:-**రైతులకు తక్కువ ఖర్చుతో అధిక ఫలితాలు అందించే ప్రకృతి వ్యవసాయ విధానాలను గ్రామీణ స్థాయిలో మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని, ఈ మేరకు రైతులలో అవగాహన పెంచాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం చిన్నమండెం మండలం కేశాపురం గ్రామంలో పీఎండీఎస్, విత్తన పెల్లెటైజేషన్ విధానాలపై నిర్వహించిన క్షేత్ర పర్యటనలో భాగంగా ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను కలెక్టరు పరిశీలించారు.ముందుగా రైతు ఖదర్ నిషా అమలు చేస్తున్న పీఎండీఎస్ క్షేత్రాన్ని సందర్శించిన కలెక్టర్.. పంటల పరిస్థితిని పరిశీలించి, సాగు విధానం, నీటి వినియోగం, ఖర్చులు, దిగుబడులపై రైతుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తక్కువ నీటితోనూ మెరుగైన దిగుబడులు సాధించేందుకు ఈ విధానం రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని అధికారులు వివరించారు.అనంతరం విత్తన పెల్లెటైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. విత్తనాలకు సహజ పదార్థాలతో పూత పూయడం వల్ల మొలక శాతం పెరగడం, ప్రారంభ దశలో మొక్కల ఎదుగుదల మెరుగుపడడం, తేమ నిల్వ సామర్థ్యం పెరగడం, వేర్ల అభివృద్ధికి దోహదపడడం వంటి ప్రయోజనాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అక్కడి రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ..., ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ మార్పులను, వర్షపాతం తగ్గే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు అధిక నీటి అవసరమున్న పంటలపై పూర్తిగా ఆధారపడకుండా, స్థానిక పరిస్థితులకు అనుకూలమైన ఆరుతడి పంటల సాగును, నీటి సంరక్షణ పద్ధతులను గ్రామ స్థాయిలో మరింత విస్తరించేందుకు అధికారులురైతులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.ఎల్‌నినో దృష్టిలో ఉంచుకుని ప్రకృతి వ్యవసాయం, ఆరుతడి పంటల సాగు, జొన్న, సజ్జ, రాగులు, కొర్రలు, పెసలు, మినుములు, కందులు వంటి తక్కువ నీటి అవసరమున్న పంటలను ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేయడం ద్వారా వాతావరణ మార్పుల ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కోవచ్చని తెలిపారు. నీటి సంరక్షణతో పాటు రైతుల ఆదాయం స్థిరంగా ఉండేలా పంటల వైవిధ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు ఖర్చులు తగ్గడంతో పాటు నేల సారం పెరుగుతుందని, పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటుతో పాటు రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని తెలిపారు. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ సాంకేతికతలను ఆచరణలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ బి. వెంకట మోహన్, ఎఫ్ఎంటి సిద్దయ్య, పద్మావతి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లాలో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలు, పీఎండీఎస్, విత్తన పెల్లెటైజేషన్ విధానాలు, రైతులకు అందిస్తున్న సాంకేతిక సేవలపై అధికారులు కలెక్టర్‌కు వివరించారు.


# జై భీమ్ పార్టీ నేత రావణ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

**● జనసేన నేత గోసల ఆంజనేయులు**



**వేంపల్లె మన జనప్రగతి జూన్ 30:-**జై భీమ్ పార్టీ నాయకుడు రావణ్ చేసిన వ్యాఖ్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని జనసేన నాయకుడు గోసల ఆంజనేయులు ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు.ప్రకటనలో ఆంజనేయులు మాట్లాడుతూ..పవన్ కళ్యాణ్,ఆయన కుటుంబ సభ్యులు,అలాగే హిందూ దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేసినప్పటికీ సంబంధిత వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఇటువంటి వ్యాఖ్యలు సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టే అవకాశముందని పేర్కొన్నారు.రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకుని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.పిఠాపురంలో కుల వివక్షను సృష్టించే ప్రయత్నాలు జరిగాయని ఆరోపిస్తూ, అలాంటి చర్యలను ప్రభుత్వం అరికట్టాలని అన్నారు.జై భీమ్ పార్టీ అధినేత జడ శ్రవణ్ కుమార్ గత ఎన్నికల్లో మంగళగిరి నుంచి పోటీ చేసిన విషయాన్ని ప్రస్తావించిన ఆయన,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు.చట్టాన్ని ఉల్లంఘించే విధంగా వ్యవహరించే వారిపై తగిన శిక్షలు విధించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# మామిడి రైతులకు అండగా కూటమి ప్రభుత్వం: మంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి,మన జనప్రగతి జూన్ 30:-** తోతాపురి మామిడి రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. గత ఏడాది కిలోకు రూ.4 చొప్పున జోక్యం చేసుకుని రూ.190 కోట్ల ఆర్థిక సాయం అందించామని, ఈ ఏడాది కూడా కిలోకు రూ.4 చొప్పున సహాయం కొనసాగిస్తున్నట్లు చెప్పారు.మామిడి రైతులకు కేంద్రం నుంచి రూ.281 కోట్ల ఆర్థిక సాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే విజ్ఞప్తి చేసిందన్నారు. రాష్ట్రంలో 93,336 హెక్టార్లలో తోతాపురి సాగు జరుగుతుండగా, ఇప్పటివరకు 4.42 లక్షల మెట్రిక్ టన్నుల కోత పూర్తై, 2.57 లక్షల మెట్రిక్ టన్నుల మామిడిని పల్ప్ యూనిట్లు కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.ఇతర రాష్ట్రాల్లో ప్రత్యక్ష సబ్సిడీ అమలు కాకపోయినా, రైతులకు నష్టం కలగకుండా కూటమి ప్రభుత్వం ముందుగానే కిలోకు రూ.4 సబ్సిడీ ప్రకటించి అండగా నిలిచిందని మంత్రి తెలిపారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# చైన్ స్నాచింగ్ కేసును ఛేదించిన వేముల పోలీసులు..ప్రధాన నిందితుడు అరెస్ట్.

**● నిందితుడి వద్ద నుంచి 34 గ్రాముల బంగారం స్వాధీనం ● చైన్ స్నాచింగ్ ముఠాలకు జనసమ్మర్థ ప్రాంతాలే లక్ష్యం ● ముఠా సభ్యుల కోసం ముమ్మర గాలింపు ● వివరాలు వెల్లడించిన వేముల ఎస్ఐ పి.ప్రవీణ్ కుమార్**



**వేముల మన జనప్రగతి జూన్ 30:-**వేముల మండల పరిధిలోని భూమయ్యగారిపల్లి గ్రామం సమీపంలో ఈ నెల 24న గట్టు శ్రీ లక్ష్మీనరసింహస్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా జరిగిన చైన్ స్నాచింగ్ కేసును పోలీసులు ఛేదించారు.ప్రధాన నిందితుడిని అరెస్టు చేసి,అతని వద్ద నుంచి సుమారు 34 గ్రాముల బంగారు సరుడును స్వాధీనం చేసుకున్నట్లు వేముల ఎస్ఐ పి.ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. అందులో భాగంగా ఎస్.ఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...ఈ నెల 24న భూమయ్యగారిపల్లి గ్రామంలో నిర్వహించిన గట్టు శ్రీ లక్ష్మీనరసింహస్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారని తెలిపారు. ఈ జనసమ్మర్థాన్ని ఆసరాగా చేసుకున్న గుర్తుతెలియని వ్యక్తులు ఓ మహిళ మెడలోని బంగారు సరుడును అపహరించడం జరిగిందని,అయితే బాధితురాలి ఫిర్యాదు మేరకు వేముల పోలీస్ స్టేషన్‌లో Cr.No.28/2026, U/S 304 BNS`2023 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వివరించారు.దర్యాప్తులో భాగంగా జూన్ 29న శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బోగోలు మండలం కప్పరాళ్లతిప్ప గ్రామానికి చెందిన సముద్రాల రాంబాబు అలియాస్ "బొగ్గులోడు" (40)ను అదుపులోకి తీసుకుని విచారించగా..తనతో పాటు మరో నలుగురితో కలిసి చైన్ స్నాచింగ్‌కు పాల్పడినట్లు అంగీకరించాడని తెలిపారు.అనంతరం అతని వద్ద నుంచి సుమారు 34 గ్రాముల బంగారు సరుడును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.విచారణలో నిందితులు దేవాలయాలు, రాజకీయ సభలు, బస్‌స్టాండ్లు వంటి జనసమ్మర్థ ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని చైన్ స్నాచింగ్‌లు,జేబుదొంగతనాలు తదితర ఆస్తి నేరాలకు పాల్పడుతున్నట్లు వెల్లడైందని ఎస్ఐ తెలిపారు.స్వాధీనం చేసుకున్న బంగారు సరుడును చట్టపరమైన ప్రక్రియ పూర్తయిన అనంతరం బాధితురాలికి అప్పగిస్తామని తెలిపారు.పరారీలో ఉన్న మరో నలుగురు నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. అలాగే జనసమ్మర్థ ప్రాంతాలకు వెళ్లే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని వేముల ఎస్ఐ పి.ప్రవీణ్ కుమార్ సూచించారు. ఆయనతోపాటు సంబంధిత పోలీస్ సిబ్బంది కూడా ఉన్నారు.

# జూలై 3న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి

**● జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**





**కడప మన జనప్రగతి జూన్ 30:**జిల్లా వాసుల చిరకాల స్వప్నం నెరవేర్చే దిశగా జిల్లా లోని జమ్మల మడుగు మండలం సున్నపు రాళ్ళ వద్ద జూలై 3 న స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి విచ్చేయనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన ను విజయ వంతం చేసేందుకు అన్ని సంబంధిత శాఖల అధికారులు సమన్వయం తో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.మంగళ వారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు జూలై 03 న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పై వివిధ శాఖల అధికారులకు విధుల కేటాయింపు సంబంధిత అంశాలకు సంబంధించి జిల్లా అధికారులకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్ పి షెల్కే నచికేత్ విశ్వనాథ్,జేసి డా.నిధి మీనా, నగర కమిషనర్ భావన,డి ఆర్ ఓ మల్లికార్జునుడు, ఏ ఎస్ పి ప్రకాష్ బాబు లతో కలసి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..రాయల సీమ ప్రజల మరియు జిల్లా వాసుల చిరకాల స్వప్నం నెరవేర్చే దిశగా జిల్లా లోని జమ్మల మడుగు మండలం సున్నపు రాళ్ళ వద్ద జూలై 3 న స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి విచ్చేయనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో పాటు కేంద్ర ఉక్కు సహాయ మంత్రి, పలువురు కేంద్ర మంత్రులు ఈ పర్యటన కు విచ్చేయనున్న నేపథ్యం లో జిల్లా పర్యటన ను విజయ వంతం చేసేందుకు అన్ని సంబంధిత శాఖల అధికారులు సమన్వయం తో పని చేయాలని ఆదేశించారు.జూలై 03 న పర్యటన లో భాగంగా ముఖ్య మంత్రి తొలుత కన్యతీర్థందేవాలయం ను సందర్శించిన అనంతరం స్టీల్ ప్లాంట్ పనులకు ప్రారంభోత్సవం తదుపరి బహిరంగ సభ లో ముఖ్యమంత్రి పాల్గొన నున్నారని తెలిపారు.ఈ పర్యటన ను విజయ వంతం చేయడం లో స్టీల్ ప్లాంట్ యాజమాన్యం జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని పనిచేయాలని ఆదేశించారు.ముఖ్యమంత్రి పాల్గొనే అన్ని కార్యక్రమాలకు అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు పాటించేలా సంబందిత అధికారులుచర్యలుచేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ను విజయవంతంచేయడానికి జిల్లా అధికారులకు కేటాయిస్తున్న విధులను బాధ్యతా యుతంగా నిర్వహించాలని తెలిపారు.ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్దంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పాల్గొనే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా వుండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భద్రతా,పార్కింగ్ అంశాలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు, హెల్ప్ డెస్క్, గ్రీవిన్స్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. ఈ మేరకు విధులు కేటాయించిన అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు ప్రణాళిక బద్దంగా ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎస్ పి మాట్లాడుతూ...ముఖ్యమంత్రి పర్యటన లో వి ఐ పి,వి వి ఐ పి లకు గ్యాలరీ, పార్కింగ్,వెహికల్ పాసులు ఇచ్చే సమయం లో వారికి కేటాయించిన స్థలం ను పాసు నందు పొందు పరచాలని తెలిపారు.. భద్రతా పరంగా అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో.. వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖకు మీరు అందించిన సేవలు చిరస్మరణీయం

**పదవీ విరమణ తర్వాత ఆరోగ్యంపై దృష్టి సారించాలి**

**జూన్ నెలాఖరున పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్**



**కడప మన జనప్రగతి జూన్ 30:-** క్రమశిక్షణ, అంకితభావంతో నిర్విరామంగా సేవలందించి పదవీ విరమణ పొందడం అభినందనీయమని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ పేర్కొన్నారు. జూన్ నెలాఖరున పదవీ విరమణ పొందిన 4 మంది ఎస్.ఐ లు, ఒక ఆర్.ఎస్.ఐ , ఒక ఏ.ఎస్.ఐ, ఒక హెడ్ కానిస్టేబుల్ లను మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందచేసి ఆత్మీయ వీడ్కోలు పలికారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ తమ విధి నిర్వహణ కాలంలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో మీ కృషి అభినందనీయమన్నారు. అప్పటి పరిస్థితులను ధీటుగా ఎదుర్కొంటూ కుటుంబాలకు దూరంగా విధులు నిర్వహించడం మామూలు విషయం కాదని, ఎన్ని ఇబ్బందులున్నా, సమస్యలున్నా బాధ్యత అనేది పోలీస్ శాఖలో సమస్యలను అధిగమించేలా చేస్తుందన్నారు. విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుకులు ఎదుర్కొని ఉంటారని, పదవీ విరమణ తర్వాత కుటుంబ సభ్యుల తో సంతోషంగా గడుపుతూ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ సూచించారు. పదవీ విరమణ పొందిన తర్వాత కూడా మీరు పోలీస్ కుటుంబ సభ్యులేనని, ఏమైనా సమస్యలుంటే నేరుగా తనను సంప్రదించవచ్చని జిల్లా ఎస్.పి తెలిపారు.**పదవీ విరమణ సన్మానం పొందిన పోలీస్ సిబ్బంది:** ఎం.వి ఎస్. సుబ్బన్న, ఎస్.ఐ, డి.ఎస్.బి , కడప.సి.బాల అంకయ్య, ఎస్.ఐ, డి.ఎస్.బి , కడప. కె.నాగరాజు, ఎస్.ఐ, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, కడప.కె.చూడామణి వర్మ, ఆర్.ఎస్.ఐ, డి.ఏ.ఆర్ కడప. ఎస్.కె.ఎ. బాషా, ఎస్.ఐ, ప్రొద్దుటూరు త్రీ టౌన్ పీ.ఎస్ఎం.ఎన్ రెడ్డి, ఏ.ఎస్.ఐ , ముద్దనూరు పి.ఎస్ఆర్.వీరా రెడ్డి, హెచ్.సి , ప్రొద్దుటూరు త్రీ టౌన్ పి.ఎస్కార్యక్రమంలో అదనపు ఎస్.పి(పరిపాలన) కె.ప్రకాష్ బాబు ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్ , ఏ.ఆర్ డి.ఎస్.పీ పి.నాగేశ్వర రావు , డి.పీ.ఓ ఏ.ఓ జి.సుజాత, సూపరింటెండెంట్ శ్రీనివాసులు నాయక్, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్ ఈ.సి మెంబర్స్ రామస్వామిరాజు, ఏప్రిన్, ఆర్.ఐ లు సోమశేఖర్ నాయక్, టైటస్, ఆర్.ఎస్.ఐ వెంకటేశ్వర్లు, పదవీ విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బాలకృష్ణ యాదవ్ జన్మదిన వేడుకలు

**కడప మన జనప్రగతి జూన్ 30:-** నగరంలోని ఆర్కే డోర్స్ అండ్ ఇంటీరియర్స్ నందు బిజెపి రాష్ట్ర నాయకుడు హిందూపురం ఇన్చార్జి బాలకృష్ణ యాదవ్ జన్మదిన వేడుకలు రాజశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, శాలువా కప్పి ,పూలమాల వేసి సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుంచి రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ,ప్రజల సేవ చేస్తున్నా మంచి మనసున్న నాయకుడని కొనియాడారు. కార్యకర్తలకు కష్టసుఖాల్లో అండగా ఉండే నిజమైన నాయకుడని తెలిపారు మా నాయకుడు రాజకీయంగా పంచలంచెలుగా ఎదిగి పెద్ద స్థాయికి చేరాలని దేవుని ప్రార్థిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో అచ్చయ్య యాదవ్, రమేష్ యాదవ్ , శ్రీనివాసమూర్తి యాదవ్, జిలాని, గంగాధర్ యాదవ్, శ్రీను యాదవ్, రాజు యాదవ్, అయ్యవారు యాదవ్, ఉత్తమ రెడ్డి యాదవ్ పాల్గొన్నారు.



PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174